# ఆంధ్రప్రదేశ్‌లో మానవ వనరులు

# మరియు

# సామాజికాభివృద్ధిపై శ్వేత పత్రం

**ఆంధ్రప్రదేశ్ సచివాలయం - 522503**

**28, డిసెంబర్, 2018.**

## ఉద్దేశం :

ఆధునికత అభివృద్ధి నేపథ్యంలో మానవ పెట్టుబడి ఆర్థికాభివృద్ధికి మూలాధారంగా రూపొందింది. అందువల్ల, దేశ సామాజిక & విజ్ఞాన రాజధానిగా రూపొందాలని మరియు విజ్ఞాన ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశించాలనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్ష్యాన్ని సాధించేందుకు రాష్ట్రంలో సమర్థ, పటిష్ట మరియు ఆరోగ్యకర సామాజిక రంగం ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

రాష్ట్రంలో విద్య, ఆరోగ్య, సాంఘిక సంక్షేమ రంగాలలో క్రమబద్ధమైన పరివర్తన కోసం ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన కష్టతర ప్రయత్నాలను వెల్లడించడం ఈ శ్వేత పత్రం ఉద్దేశం.

## ఉపోద్ఘాతం :

మానవ అభివృద్ధి విధానం ప్రజలను అభివృద్ధి అజెండా కేంద్ర స్థానంలో ఉంచింది. అంతటితో ముగించకుండా ఆర్థికాభివృద్ధి మరియు సంపదను అభివృద్ధికి మార్గాలుగా పరిగణించింది. ప్రధానంగా, ఆదాయాన్ని పెంచడం మాత్రమే కాకుండా ఎవరేని వ్యక్తి కలిగివుండదగు మరియు చేయదగు అంశాలు అంటే ఆరోగ్యంగా ఉండడం & బాగా ఎదగడం, విజ్ఞానాన్ని కలిగి వుండడం వ్యాయమశీలురుగా ఉండడం మరియు సామాజిక జీవనంలో చురుగ్గా పాల్గొనడానికి కూడా విస్తరింప చేయడం ద్వారా మానవ జీవితాలను మెరుగుపరచడం అభివృద్ధి లక్ష్యంగా ఉంది.

25 సంవత్సరాల వయస్సు గల 50 శాతం రాష్ట్ర జనాభాతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం (2011 జనాభా లెక్కల ప్రకారం) లో ప్రస్తుత జనాభా వివరాలు రాష్ట్రంలో మానవ మరియు సామాజిక అభివృద్ధి పురోగతికి భారీ అవకాశాలను కల్పించడమే కాకుండా బాధ్యతను ఉంచుతున్నాయి.

అందువల్ల, సామాజిక సాధికారత మరియు నాలెడ్జ్ మిషన్ క్రింద, రాష్ట్రంలో ఆరోగ్య & సాంఘిక సంక్షేమాన్ని అభివృద్ధి చేసేందుకు, క్రీడల సదుపాయాలు మెరుగుపరిచేందుకు, నాణ్యమైన విద్యను అందించేందుకు మరియు నైపుణ్య అభివృద్ధి అవకాశాలను కల్పించేందుకు అవసరమైన వనరులను పెట్టుబడిగా పెట్టే బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం చేపట్టింది.

**రాష్ట్రంలో సమర్ధ మరియు ఆరోగ్యకర మానవ వనరులు & సామాజిక అభివృద్ధి రంగం కోసం దిగువ అంశాలు అవసరమవుతాయి :-**

- **సమ్మిళిత, నాణ్యమైన, భరించదగిన విద్య :-** విద్య (పాఠశాల & ఉన్నత) అన్ని విధాలా ప్రాధమిక అభివృద్ధి అంశాలలో ఒకటి. సుస్థిర ఆర్ధికాభివృద్ధి సాధన కోసం విద్యా రంగంలో గణనీయమైన పెట్టుబడి తప్పనిసరి.
- **రాష్ట్రంలో నైపుణ్యంగల మానవ మూలధనం ఉండడం :-** అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధిక నైపుణ్యం గల సిబ్బంది అవసరాన్ని పట్టణీకరణ విజ్ఞానం మరియు పోటీని తీవ్రతరం చేశాయి. అధిక వేగం నిమిత్తం వృద్ధిరేటును పెంచడానికి ఇవి వారికి వీలుకల్పిస్తున్నాయి. అందువల్ల, రాష్ట్రంలో సుస్థిర, ఆర్ధిక మరియు మానవాభివృద్ధిని సాధించేందుకు వీలుగా రాష్ట్రంలో నైపుణ్యంగల మానవ మూలధనాన్ని పెంచడానికి గట్టి ప్రయత్నాలను చేపట్టడమయింది.

- **అందరికీ ఆరోగ్య రక్షణ, సంక్షేమం మరియు పౌష్టికాహారం** :- మానవ సంతోషానికి, సమృద్ధికి ఆరోగ్యంగా ఉండడం కీలకం. రాష్ట్ర అభివృద్ధిలో ఆరోగ్యవంతులైన జనాభా మరింత ఉత్పత్తిదాయకంగా ఉంటారు. అందువల్ల, ఈ అంశం ఆర్థిక పురోగతికి ముఖ్యమైన తోడ్పాటు అందిస్తుంది. అందువల్ల, రాష్ట్రంలో ప్రతి పౌరునికి నాణ్యమైన ఆరోగ్యరక్షణ కల్పించేందుకు వీలుగా 7548 సబ్-సెంటర్లు, 1147 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, 28 ఏరియా ఆసుపత్రులు మరియు 13 జిల్లా ఆసుపత్రుల ద్వారా రాష్ట్రంలో విస్తారమైన ప్రాధమిక ఆరోగ్య రక్షణ మౌలిక సదుపాయాల నిర్మాణంపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.
- **క్రీడలలో పౌరులందరికీ నైపుణ్యం కల్పించడం** :- ఆంధ్రప్రదేశ్ ప్రజలందరు క్రీడలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించే, పెంపొందించే క్రీడల సంస్కృతిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకుంది. క్రీడలలో పాల్గొని రాణించి తారాస్థాయికి చేరే హక్కుని ప్రతి పౌరునికి అందించే లక్ష్యం క్రింద నూతన లక్ష్యాలు మరియు సమ్మిళితతత్వంతో నూతన ప్రమాణాన్ని సాగించే అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన కల్పించింది.

దురదృష్టవశాత్తు 2014లో విభజన తర్వాత దిగువ ఇబ్బందులు ఏర్పడ్డాయి :-

- 2011, జనాభా లెక్కల ప్రకారం 35 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 67.66 అక్షరాస్యత రేటుతో 31వ స్థానంలో ఉంది.
- నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్) వరుసగా 3వ తరగతి, 5వ తరగతి మరియు 8వ తరగతిలో ఆంధ్రప్రదేశ్‌ను 13వ, 14వ మరియు 23వ స్థానంలో నిలిపింది.
- ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 80 శాతం పైగా విద్యార్థులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నారు.

- ప్రాధమిక, ప్రాధమికోన్నత & సెకండరీలో **2015-16** సంవత్సరంలో తులనాత్మకంగా అధిక డ్రాపవుట్ రేట్లు **6.27** శాతం, **5.4** శాతం మరియు **3.81** శాతం ఉన్నాయి.
- రాష్ట్రంలో నైపుణ్యంగల విద్య & పరిశోధన సంస్థలు లేవు.
- విద్యార్థులకు భారీ స్థాయి పారిశ్రామిక రంగం మరియు ఉపాధి అవకాశాలు లేవు.
- రాష్ట్రంలో ప్రముఖ కేంద్ర సంస్థలు లేవు.
- రాష్ట్ర సంస్థల నుండి గ్రాడ్యుయేట్లలో ఉపాధి పొందగల స్థాయి తక్కువగా ఉండడం.
- మొత్తం జనాభాలో **70** శాతానికి పైగా **(4,93,86,799)** గ్రామీణ ప్రాంతాలలో నివశించడం.
- **అమలులో జాప్యాలు** :- కంప్యూటరీకరణ లేకపోవడం / పాక్షికంగా ఉండడంతో కలుపుకుని అనేక కారణాలు, నిధుల విడుదలలో జాప్యం ట్రాకింగ్ & పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడం వల్ల పథకాల అమలులో జాప్యాలు జరిగాయి. పథకాలు తదుపరి ఆర్థిక సంవత్సరాలలో అమలుకు వచ్చాయి.
- **భాగాలుగా ఐవి వర్తింపు** : ఈ విధంగా సాంకేతిక పరిజ్ఞానం వర్తింప చేసిన చోట, ఎండ్ టు ఎండ్ లేదు. తత్ఫలితంగా, అసమర్ధవంతంగా ఉండి ఫలితాలు తగినంతగా రాలేదు.
- **సమ్మేళనం లేకపోవడం** : నిర్ధిష్ట పౌష్టికాహారం మరియు కీలక పౌష్టికాహార కార్యక్రమాల కోసం గిరిజన, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విషయంలో వివిధ చొరవలకు పథకాల మేళవింపు లేకపోవడం.
- **పర్యాటక అభివృద్ధికి మద్ధతుగా పటిష్ట విధానాలు లేకపోవడం** : ప్రైవేటు పెట్టుబడిదారుల సాధికారతకు సామర్థ్యం లేకపోవడం వల్ల పర్యాటక రంగంలో ప్రైవేటు రంగ పెట్టుబడుల ప్రమేయం తక్కువగా ఉండడం.

* వినియోగదారు నిర్వహించే పర్యాటక ప్రొడక్టులపై తగినంత దృష్టి పెట్టకపోవడం మరియు విశిష్ట పర్యాటక అనుభవాలు, మెగా ఈవెంట్లు, పండుగలను ఉపేక్షించడం.

రాష్ట్ర విభజన వల్ల తన ప్రజలకు అత్యవసర అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర సామర్థ్యాలు తగ్గాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, ఆరోగ్య రక్షణ, సంక్షేమం మరియు క్రీడల మౌలిక సదుపాయాలను అభివృద్ధిపరచడంలో ప్రస్తుత ప్రభుత్వంపై కష్టతరమైన బాధ్యత ఏర్పడింది.

రాష్ట్రంలో క్రమపద్ధతిలో విద్య, ఆరోగ్య & సంక్షేమ రంగాలను పరివర్తన చేయడం ద్వారా రాష్ట్రాన్ని 'సామాజిక & విజ్ఞాన రాజధాని' గా పరివర్తన చేసే లక్ష్యంతో 2015లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక సాధికారత మిషన్ మరియు విజ్ఞాన మిషన్‌ను చేపట్టింది.

**విద్య**

పాఠశాల విద్య బడ్జెట్ కేటాయింపు 2014-15 లో రూ. 12595 నుండి 2018-19లో రూ. 21612 కోట్లకు పెరిగింది. ఉన్నత విద్య బడ్జెట్ 2014-15లో రూ.3087 కోట్ల నుండి 2018-19 లో రూ. 3349 కోట్లకు పెరిగింది. విద్యా శాఖకు కేటాయించిన మొత్తం బడ్జెట్ 2014-15లో రూ.15681 కోట్ల నుండి 2018-19లో రూ.24,961 కోట్లకు పెరిగింది.

**పాఠశాల విద్య**

రాష్ట్రంలోని పాఠశాల విద్యతో సమతుల్యత, నాణ్యతను మెరుగుపర్చడానికి, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల విద్యలో ఈ క్రింది విధానాలను,పథకాలను చేపట్టడం జరిగింది.

## 1. నమోదు, నిలుపుదల కార్యక్రమాలు

విద్యార్థుల నమోదు, నిలుపుదలను మెరుగుపర్చడానికి రాష్ట్రంలో మన ఊరు, మనబడి, బడి పిలుస్తోంది అనే వివిధ నమోదు కార్యక్రమాలను ప్రారంభించింది. దీని ఫలితంగా 2017-18 ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యపై (యు-డిఐఎస్ఇ) డేటా ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక విద్యలో వరుసగా వెరశి నమోదు దామాషా (జిఇఆర్) 85.61 శాతం, 83.96 శాతం, 79.15 శాతానికి (3-4 శాతం సగటు పెరుగుదల) మెరుగుపడింది.

విద్యార్థి నిలుపుదలను మెరుగుపర్చి డ్రాప్అవుట్ రేట్లను తగ్గించడానికి, డ్రాప్అవుట్ ప్రభావిత అంశాలను గుర్తించడానికి డేటా విశ్లేషణ చేరివున్న విద్యార్థి నేస్తం, కుటుంబ వాస్తవ పరిస్థితుల కోసం విపి-జిఇఆర్ మొబైల్ అప్లికేషన్, యుడిఐఎస్ఇ డేటా నైవాసిక, నైవాసికేతర ప్రత్యేక శిక్షణ కేంద్రాలు (ఆర్.ఎస్.టి,సిలు & ఎన్.ఆర్,ఎస్.టిసిలు) ద్వారా మెయిన్ స్ట్రీమింగ్, మదర్సాలు, సీజనల్ హాస్టళ్ల వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. దీని ఫలితంగా 2017-18 లో విద్యార్థి డ్రాప్అవుట్ రేట్లలో చెప్పుకోదగ్గ తగ్గింపు కనబడుతుంది. 2015-16 లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక పాఠశాలలలో 6.27 శాతం, 5.47 శాతం, 3.81 శాతంగా ఉన్న విద్యార్థి డ్రాప్అవుట్‌లు 2017-18 లో వరుసగా 0 శాతం, 0.43 శాతం, 3.44 శాతంగా తగ్గాయి.

ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలలో టీచరు విద్యార్థి దామాషా (టిపిఆర్) వరుసగా 1:30, 1:35 గా ఉండాలనే నియమానికి గాను ఆంధ్రప్రదేశ్ లో జాతీయ సగటుకన్న ఎక్కువగా ప్రాథమిక స్థాయిలో 1:22, మాధ్యమిక స్థాయిలో 1:27 గా వుంది, సముచిత క్రమబద్ధీకరణ, పాఠశాలల ఏకీకరణ, మెరుగైన టీచర్ల నియామకం ద్వారా పాఠశాల, తరగతి

స్థాయి టిపిఆర్ ఉండేలా చర్యలను చేపట్టడమయింది. టీచర్ రిక్రూట్‌మెంట్‌ను 2014 లో చేపట్టి 9862 మంది టీచర్లను రిక్రూట్ చేయడం జరిగింది. 2018-19 లో 7729 మంది టీచర్లను రిక్రూట్ చేయాలని ప్రతిపాదించడమయింది.

## 2. అభ్యాసన ఫలితాలను మెరుగుపరచడం.

ప్రాథమిక, మాధ్యమిక విద్యలో అభ్యాసన ఫలితాలను మెరుగుపరచడంపై ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వడమయింది. ఇది జాతీయ సాఫల్యత సర్వే (ఎన్ఏఎస్) లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పనితీరు ర్యాంకింగ్‌లో ప్రతిబింబించింది. 10వ తరగతిలో ఎన్ఏఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పనితీరు గణితంలో 1వ స్థానం మరియు అన్ని సబ్జెక్టులలో సమగ్రపనితీరులో 2వ స్థానంలో నిలిచింది. క్రింది చూపిన విధంగా ఎన్ఏఎస్-2017 లో ఆంధ్రప్రదేశ్ ర్యాంకు మరియు పనితీరుతో గణనీయమైన మెరుగుదల ఉంది.

| తరగతి | విషయం | 2014-15 ర్యాంకు | | 2017 ర్యాంకు | 2017 మొత్తం ర్యాంకు |
|---|---|---|---|---|---|
| 3వ తరగతి | లాంగ్వేజ | 17 | 13 | 1 | 1 |
| (ఎన్ఏఎస్2014) | గణితం | 9 | | 2 | |
| 5వ తరగతి | లాంగ్వేజ | 14 | 14 | 6 | 5 |
| (ఎన్ఏఎస్ 2015) | గణితం | 15 | | 5 | |
| 8వ తరగతి | లాంగ్వేజ | 20 | 23 | 9 | 8 |
| (ఎన్ఏఎస్ 2014) | గణితం | 26 | | 7 | |
| 10వ తరగతి | లాంగ్వేజ | 22 | 13 | 2 | 2 |
| | గణితం | 4 | | 1 | |

ఆధారం : ఎన్ఏఎస్ 2014; ఎన్ఏఎస్ 2015, ఎన్ఏఎస్ 2017.

ఎస్ఎస్సి ఉత్తీర్ణతా శాతం 2014 మార్చిలో 91.16 శాతం నుండి 2018 మార్చిలో 94.48 శాతానికి పెరిగింది. 2016, వార్షిక విద్యా స్థితిని నివేదికలో (ఎఎస్ఇఆర్) 2014లో వ్యవకలనం చేయగల విద్యార్థులు 39.17 శాతం ఉండగా, 2016లో 48.10 శాతం మంది విద్యార్థులతో గణితంలో పనితీరు మెరుగుపడింది.

అంతేగాక, ఆన్ లైన్ స్టూడెంట్ పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టం వంటి చర్యలను అమలుచేసి మదింపు ఫలితాలను విస్తృతంగా ప్రచారం చేయడమయింది.

విద్యార్థి అభ్యాసన ఫలితాలు నిర్దిష్ట పరిహారం కోసం కార్యక్రమాలను ఉద్దేశించడమయింది. మెరుగైన బోధనా, అభ్యాసన పద్ధతులను పెద్ద ఎత్తున అమలు చేస్తూ ప్రభావాన్ని పర్యవేక్షించడమవుతున్నది. వాటిని దిగువ వివరించడమయింది.

- జ్ఞానధార అనేది ఒక క్రమబద్ధమైన సంవత్సరం పొడవునా ఉండే పరిహార కార్యక్రమం. సెకండరీ పాఠశాలల్లో తరగతి వారీగా గుర్తించిన పనితీరు తక్కువగా వుండే విద్యార్థులకు మద్ధతుగా ఈ కార్యక్రమాన్ని రూపొందించడమయింది. 46,000 మంది విద్యార్థులకు వర్తించేలా 5వ గ్రేడు నుండి 6వ గ్రేడుకు 9వ గ్రేడు నుండి 10వ గ్రేడుకు వెళ్లే విద్యార్థుల కోసం వేసవి నివాసిత పరిహార కార్యక్రమాన్ని నిర్వహించడమయింది. సబ్జెక్టులో ప్రాథమిక భావనలను పటిష్టపర్చడం, రెగ్యులర్ గా స్కూలుకు వెళ్లడంలో చురుకుగా పాల్గొని అభ్యాసకుల మధ్య ఆసక్తిని పెంచేందుకు దారి చూపడం ఈ కార్యక్రమం ఉద్దేశం. నిరంతర సమస్యల మదింపు (సిసిఇ)లో పనితీరు ఆధారంగా తక్కువ పనితీరుగల విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక పరిహార కార్యక్రమాన్ని వర్తింపు చేయడమయింది.

- ఆనందలహరి అభ్యాసం – ఇద్దరు టీచర్లు ఉండే ప్రాథమిక పాఠశాలల్లో 25,000 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు వర్తింపు చేస్తూ మండలానికి 2 పాఠశాలల చొప్పున 1342 పాఠశాలల్లో రిషి వ్యాలీ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో ఆనందలహరి అభ్యాసనం – మల్టీగ్రేడ్, మల్టీ లెవెల్ టీచింగ్ – లెర్నింగ్ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతున్నది.
- అంతర్జాతీయ నివేదిత ఎన్‌జిఓ అయిన ప్రథమ భాగస్వామ్యంతో సరైన స్థాయిలో బోధన (టిఎఆర్ఎల్)ను అమలుచేయడం జరుగుతున్నది. భాష మరియు గణితంలో బోధన స్థాయిలను మెరుగుపరించేందుకు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ఆ సంస్థ ఎఎస్ఇఆర్ సర్వేను నిర్వహిస్తుంది. (3) తక్కువ పనితీరు జిల్లాలైన అనంతపురం, కర్నూలు మరియు విజయనగరం జిల్లాలలో మొత్తం 7746 పాఠశాలలకు, 2,75,702 విద్యార్థులకు వర్తింప చేయడమయింది.
- 1,57,763 మంది పిల్లలు మరియు 14,240 టీచర్లకు వర్తించేలా చిత్తూరు జిల్లాలో 3000 పాఠాశాల్లో ఇషా విద్యా ఫౌండేషన్ భాగస్వామ్యంతో తక్కువ పురోగతిగల అభ్యాసకులలో అభ్యాసన ఫలితాలు మెరుగుపరించేందుకు మూడు (3) ఇంటర్వెన్షన్లు, సంతోష తరగతి, మ్యూజిక్ ఇంగ్లీషు, పరిహార కార్యక్రమాలను అమలుచేయడం జరుగుతున్నది.
- సబ్జెక్టు వారీగా ట్రాక్ చేసిన వివిధ మదింపుల ద్వారా విశ్లేషించినట్లుగా విద్యార్థి అభ్యాసన స్థాయిల్లో గుర్తించిన అంతరాలను దృష్టిలో ఉంచుకొని క్వాలిటీ టీచరు ట్రైయినింగ్ మాడ్యూళ్లను రూపొందించడమయింది.
- ఆన్ లైన్ టీచరు ట్రైయినింగ్ కార్యక్రమాలను సమకూర్చడమయింది.
- అభినందన – ఎస్ఎస్‌సి పరీక్షల పనితీరు ఆధారంగా ముఖ్యమంత్రిగారు, హెచ్ఆర్‌డి మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమీషనరు పాఠశాల విద్య నుండి ప్రశంసా లేఖలను

5480 మంది పాఠశాల ప్రధాన టీచర్లు అందుకున్నారు. తమ సంబంధిత పాఠశాలల్లో ఎస్ఎస్‌సి పరీక్ష పనితీరును మెరుగుపరిచేందుకు ప్రత్యేక కృషి చేసేందుకు అభినందన చర్య ప్రధాన టీచర్లను చైతన్యపరచి ప్రోత్సహిస్తుంది.

విద్యార్థి పనితీరును ప్రోత్సహించే క్రమంలో ఎస్ఎస్‌సి పరీక్షలలో ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మక పురస్కారాల సంఖ్య మరియు పరిమాణాన్ని జిల్లాకు 30 చొప్పున 339 మెడల్స్‌ను, మండలానికి 6 మెడల్స్ చొప్పున 4026 మెడల్స్‌కు పెంచడమయింది. ట్యాబ్ లెట్, ప్రతిభా ధృవపత్రం మరియు గోల్డ్ మెడల్‌తోపాటు స్కాలర్‌షిప్ మొత్తాన్ని నూటికి నూరు శాతం పెంపుతో 4 వాయిదాలలో ఇచ్చే రూ.10,000/-ల నుండి ఒకే వాయిదాలో రూ.20,000/- ల మొత్తాన్ని ఇవ్వడమయింది.

## 3. పాఠశాల విద్యలో సాంకేతికత :

ప్రస్తుత ప్రభుత్వం కీలక ప్రాధాన్యతలతో  విద్యా నాణ్యత మరియు తరగతిలో బోధనను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగించడం ఒకటి. గత 4 సంవత్సరాలలో 3640 డిజిటల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయడమయింది. అంతేగాక, సుదూర, మారుమూల ప్రాంతాలలోని పాఠశాలల్లో మెరుగైన విద్యను సమకూర్చే ఉద్దేశ్యంతో 1217 వర్చువల్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయడమయింది. పాఠశాల విద్య పాఠ్య ప్రణాళికకు చేర్చబడిన డిజిటల్ అంశాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా అందుబాటులో ఉంచడమవుతున్నది.

2014 నుండి ఏకీకృత డేటా మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ మరియు సాంకేతికత చొరవలను పాఠశాల విద్యా శాఖలో అమలుచేయడమయింది. అవి,

- విద్యార్థి నమోదు, టీచరు డేటాలో నూటికి నూరు శాతం ఆధార్ సీడింగ్
- మొత్తం 1,78,000 మంది టీచర్లకు వర్తింపు చేస్తూ 41,601 పాఠశాలల్లో టీచర్లకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు.
- 45,528 పాఠశాలల్లో సుమారు 35,00,000 మంది విద్యార్థుల హాజరును వర్తింపుచేస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని రియల్ టైం పర్యవేక్షణ ; 5 రోజుల గ్రుడ్లు అందించడం, పప్పు, ఆయిల్ మున్నగువంటి కేంద్రీకృత సరఫరాను ప్రవేశపెట్టడం ద్వారా ఎండిఎం నాణ్యతను పెంచడమయింది.
- మెరుగైన సమాచారాన్ని పొందడం, సేవలు మరియు పర్యవేక్షణ కోసం డ్యాష్ బోర్డులకు మద్దతు ఇచ్చే పాఠశాల సమాచారం నిర్వహణ వ్యవస్థ.
- క్యూఆర్ కోడ్‌లతో పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడమయింది.
- అడ్మిషన్, టీచర్ల అర్హత, రిక్రూట్‌మెంట్ పరీక్షలు కోసం కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్షలు.
- ఆన్‌లైన్ కోర్సులు, ఫోరంలు మరియు డిజిటల్ కంటెంట్ రిపోజిటరీతో టీచరు వృత్తి అభివృద్ధి కోసం ఆన్‌లైన్ టీచర్ల బదిలీ విధానం మరియు ఏపి ఇ-నాలెడ్జ్ ఎక్స్చేంజ్ పోర్టల్ ను ఏర్పాటు చేయడమయింది.

## 4. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం.

కార్పొరేట్ సోషల్ బాధ్యత చర్య ద్వారా అనేక అదనపు తరగతి గదులను, వేలాది పాఠశాల మరుగుదొడ్లను నిర్మించి తోడ్పడటమయింది. ఎస్.ఎస్.సి పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన 100 శాతం హైస్కూళ్లలో ఫర్నిచర్ ను సమకూర్చడమయింది. అదనపు క్లాస్ రూమ్‌లు (33,145)

టాయిలెట్లు, ఫర్నీచర్ (40,665 పాఠశాలలు), ప్రభుత్వ పాఠశాల భవనాలకు భారీ, చిన్నతరహా, మరమ్మత్తులు మొదలైన వాటి ద్వారా పాఠశాల మౌలిక సదుపాయాలు పెంచడం కోసం రూ.4848 కోట్ల అంచనా వ్యయంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌ను అమలు చేయడమవుతున్నది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కలయికతో భారీ స్థాయిలో పాఠశాల కాంపౌండ్ వాల్స్ (లక్ష్యం – 21,249) నిర్మాణం, పాఠశాల ఆట స్థలాల మెరుగుదల పనులు జరుగుతున్నాయి. పాఠశాల టాయిలెట్ నిర్వహణ కోసం రూ.100 కోట్లను కేటాయించడమయింది.

## 5. పాఠశాలల్లో వ్యాయామ విద్య మరియు క్రీడలను పెంపొందించడం.

దిగువ నిర్దిష్ట కార్యక్రమాల ద్వారా బాలికల నమోదును, హజరును మెరుగుపరచడం వారి విద్యాభ్యాసంను అభివృద్ధి చేయడం. విద్యా సంబంధ పరితీరును అధికం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడమయింది.

- కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయా (కెజిబివిలు) లలో గ్రేడ్ XI, XII విస్తరించడం.
- గ్రేడ్ VIII, గ్రేడ్ IX బాలికా విద్యార్థులకు బైస్కిల్ పంపిణి కోసం బడికొస్తా కార్యక్రమం చేపట్టడమయింది. ఇప్పటి వరకు 187318 బాలికా విద్యార్థులకు బైస్కిల్‌ను పంపిణి చేయడమయింది. 2018-19 లో 3,81,142 బైస్కిల్‌ను పంపిణి చేయాలని ప్రతిపాదించడమయింది.
- VIII, IX గ్రేడ్ల బాలికా విద్యార్థులకు స్వయం రక్షణ శిక్షణ ఇవ్వడం.
- బాలికా విద్యార్థులకు పారిశుద్ధ్య న్యాప్‌కిన్లను సమకూర్చడం.
- బాలికా విద్యార్థులు భద్రమైన ప్రదేశాలలో ఉండి హయ్యర్ సెంకడరీ విద్యను అభ్యసించేందుకు 143 బాలికా హాస్టళ్లను నిర్మించడం.

## 7. టీచర్ల సర్వీసు నిబంధనలను మరియు ప్రయోజనాలను మెరుగుపరచడం

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో టీచర్లకు కీలక పాత్ర ఉంటుంది. గత 4 సంవత్సరాలలో దిగువ విషయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లకు ప్రయోజనాలను కల్పించడం. వారి విజ్ఞాన మరియు నైపుణ్యాలను పెంపొందించడం, చైతన్యపరచడం, సర్వీసు నిబంధనలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం అనేక విధాన చర్యలు తీసుకుంది.

- స్కూల్ అసిస్టెంట్ (భాష), వ్యాయామ డైరెక్టర్లుగా 15,474 భాషా పండిట్లు, వ్యాయామ విద్యా పోస్టులను అప్ గ్రేడ్ చేయడమయింది.
- 1996లో రూ. 398 గౌరవ వేతనంతో నియమితులైన ప్రత్యేక టీచర్ల దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యను రూ. 22 కోట్ల అదనపు బడ్జెట్ తో ఆటోమెటిక్ అడ్వాన్సు పథకం క్రింద పరిష్కరించడమయింది.
- 2008 డిఎస్సీ టీచర్ల దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న హామీ పత్రాల సమస్యను పరిష్కరించి ఆర్థిక ప్రయోజనంతో వేతన సవరణతో ఆమోదించడమయింది.
- ఉత్తమ టీచర్ల అవార్డు ఎంపికను క్రమబద్ధీకరించడమయింది. అవార్డు మొత్తాన్ని రూ.3000 నుండి రూ.20,000 లకు పెంచడమయింది. ఉత్తమ టీచర్లకు శాలువ, ట్యాబ్లెట్ మరియు గోల్ మెడల్ ఇవ్వడమయింది.
- పనితీరు ఆధార ఉద్దేశిత, పారదర్శకత టీచరు బదిలీ సిస్టంను ఏర్పాటు చేయడమయింది. అనేక వందల మంది టీచర్లకు ప్రయోజనం కల్పిస్తూ స్వాప్ మరియు పరస్పర ప్రాతిపదికపై అంతర్ జిల్లా బదిలీలను ఆమోదించడమయింది.

- 50 నుండి 240 నమోదుతో ఉన్నత పాఠశాలలకు కనీసం 9 మంది టీచర్లు, ప్రాథమిక పాఠశాలలకు 80 అంతకు పైబడి నమోదుకు 5 మంది టీచర్లను ఇస్తూ, టీచర్ల నియామకం కోసం నిబంధన హేతుబద్ధీకరణను మెరుగుపరచడమయింది.
- ఆన్ లైన్ కోర్సులు, ఫోరంలు మరియు డిజిటల్ కంటెంట్ రిపోజిటరీతో టీచరు వృత్తి అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ఇ-నాలెడ్జ్ ఎక్స్చేంజ్ పోర్టల్ (ఏపిఇకెఎక్స్)ను ఏర్పాటు చేయడమయింది.

**8. అమ్మకు వందనం :**

తల్లులకు మరియు తల్లులను గౌరవించేందుకు మరియు మాతృత్వాన్ని గౌరవించే ప్రధాన ఉద్దేశ్యంతో అమరావతిలో నిర్వహించిన జాతీయ ఉమెన్స్ పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విధంగా 2017-18 విద్యాసంవత్సరం నుండి వసంత పంచమి రోజున ప్రతి పాఠశాలలో అమ్మకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది.

**ఇంటర్మీడియేట్ విద్య :**

- ఇంటర్మీడియేట్ విద్యను మరింత అందుబాటులో ఉంచటానికి ప్రభుత్వ జూనియరు కళాశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను శాఖ సమకూరుస్తున్నది. 2018-19 లో సుమారు 2.9 లక్షల మంది లబ్ధిదారులకు 15 లక్షలకు పైగా పుస్తకాలను పంపిణీ చేయడమయింది.
- ఇంటర్మీడియేట్ విద్యకు ఆర్ఐడిఎఫ్ నాబార్డు ఆర్థిక సహాయం క్రింద రూ.254.72 కోట్లు అంచనా వ్యయంతో ఆర్ఐడిఎఫ్ 18, 19, 20, 22 మరియు 23 క్రింద 248 వర్క్‌లు/ప్రాజెక్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

* విద్యార్థుల ప్రయోజనం కోసం రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియరు కళాశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు మరియు ఆంగ్ల భాష లేబరేటరీలను ప్రవేశపెట్టే చర్యలను చేపట్టడమవుతున్నది.
* రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ/ఎయిడెడ్ జూనియరు కళాశాలల్లో బాలికలకు పారిశుద్ధ్య నెప్కిన్‌లను పంపిణీ చేసేందుకు చర్యలను చేపట్టడమయింది.

**ఉన్నత విద్య :**

ఉన్నత విద్యను సమ్మిళిత, నాణ్యమైన భరించదగినదిగా తీర్చిదిద్దడానికి ప్రస్తుత ప్రభుత్వం ఉన్నత విద్యలో క్రింది విధానాలు, పథకాలను చేపట్టడం జరిగింది.

**1. జాతీయ, అంతర్జాతీయ ర్యాకింగ్ చట్రంలో నిర్దిష్టాంశ సంస్థలు :**

2016 నుండి విద్యా సంస్థల నాణ్యత ప్రమాణాల మదింపు మరియు మూల్యాంకనం నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక క్రమపద్ధతిలో ముందుకు వచ్చింది. ఈ విషయంలో, ప్రతి సంవత్సరం వారి ర్యాకింగ్‌లు, ప్రాతినిధ్యంను దరఖాస్తు నిరంతరం మెరుగుదలను రూపొందించటానికి విశ్వవిద్యాలయాలు మరియు కళాశాలల్లో ముమ్మర చర్యలను చేపట్టడమయింది.

## గుర్తు -1 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు & కళాశాలల శ్రేణీకరణ స్థాయి

| | ర్యాంకింగులు | ప్రస్తుత స్థితి |
|---|---|---|
| రాష్ట్ర విశ్వవిద్యాలయాలు | ఎన్ఐఆర్ఎఫ్ జాతీయ ర్యాంకింగులు | ఆంధ్రా విశ్వవిద్యాలయం మరియు టాప్ 50లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంతో రాష్ట్రం విశ్వవిద్యాలయాలు టాప్ 100 వరకు వచ్చాయి. |
| | టైమ్స్ ఉచిత విద్య | ఆసియాలో టాప్ 300 ర్యాంకింగ్సులో 3 రాష్ట్ర విశ్వ విద్యాలయాలు ఆవిష్కరించింది. |
| కళాశాలలు | ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగులు | 200 టాప్ లో 42 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎన్ఐఆర్ఎఫ్ 4 ర్యాంకింగ్స్ పొందడమయింది. |

## గుర్తు -1 : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు & కళాశాలల గుర్తింపు స్థితి

| | గుర్తింపు | పునఃవ్యవస్థీకరణ నుండి మెరుగుదల | ప్రస్తుత స్థితి |
|---|---|---|---|
| రాష్ట్ర విశ్వవిద్యాలయాలు | ఎన్ఏఏసి | 2107-18లో మొదటిసారిగా గుర్తింపు పొందిన 3 విశ్వవిద్యాలయాల పేర్లు ద్రవిడియన్ విశ్వవిద్యాలయం, జెఎన్ టియు కాకినాడ & రాయలసీమ విశ్వవిద్యాలయం | ఆంధ్రా విశ్వవిద్యాలయం ఎ నుండి ఎ+ మెరుగైనది. శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం బి నుండి ఎ కి మెరుగైనది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎ నుండి ఎ+కి మెరుగైనది. |
| | | 4 విశ్వవిద్యాలయాలు ఎ+ & ఎ గ్రేడ్లు సాధించాయి. 10 రాష్ట్ర | |

| | | | |
|---|---|---|---|
| | | విశ్వవిద్యాలయాలకు గాను 16 ఎన్ఎఎసి గుర్తింపును కలిగివున్నాయి. | |
| కళాశాలలు | ఎన్ఎఎసి | 2014-15 పునర్ వ్యవస్థీకరణ తరువాత, 79 డిగ్రీ కళాశాలలు ఎన్ఎఎసి గుర్తింపు కలిగివున్నాయి. | ఎ+ & ఎ గ్రేడ్లు సాధింపు 41 కళాశాలలు ఎన్ఎఎసి గుర్తింపు 180 డిగ్రీ కళాశాలలు కలిగివున్నాయి. |
| | ఎక్సలెంట్ (సిపిఇ) కోసం సంభావ్యతతో డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. | 2104-15లో పునర్ వ్యవస్థీకరణ తరువాత 9 మాత్రమే సిపిఇ కళాశాలలు ఉన్నాయి. | రాష్ట్రంలో మొత్తం 18 సిపిఇ గుర్తించడమయింది. దీనిలో అన్ని పథకాల క్రింద కేంద్ర నిధులుకు ప్రవేశ సౌలభ్యమవుతుంది. |

## 2. ప్రతిభా అవార్డులు

విద్యార్థులు మరియు టీచర్లలో పనితీరును ప్రోత్సహించేందుకు ప్రతిభా అవార్డులను మరియు ఉత్తమ టీచర్ల అవార్డులను ఇవ్వడమయింది. అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు 9125 ప్రతిభా అవార్డులను మరియు నైపుణ్యం గల టీచర్లకు 295 ఉత్తమ టీచర్ల అవార్డులను ఇవ్వడమయింది.

## 3. జాతీయ మరియు ప్రైవేటు ప్రముఖ సంస్థల ఏర్పాటు :

రాష్ట్రంలో జాతీయ సంస్థలు, ప్రముఖ ప్రైవేటు సంస్థల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రేరణను ఉంచింది. ప్రభుత్వం, దాని భాగంగా, విలువైన భూమి 2912 ఎకరాలు

సమకూర్చింది మరియు భూ సేకరణ కోసం రూ.131.33 కోట్లు విడుదల చేసింది మరియు 11 జాతీయ సంస్థల నిర్మాణం వంటి ఐఐటిలు, ఎన్ఐటిలు, ఎఐఐఎంలు వంటివి. 2018-19 విద్యా సంవత్సరం వరకు జాతీయ సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి.

అధిక నాణ్యత, పరిశోధన, ఆధారిత మరియు పరిశ్రమ సంబంధిత ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు వీలుగా 2016లో ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టాన్ని ప్రస్తుత ప్రభుత్వం తెచ్చింది. అప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు టెక్నాలజీ, మెడిసిన్ మరియు ఉదారకళలలో నాణ్యమైన విద్య తేవడానికి రాష్ట్రంలో గ్రీన్ ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయడానికి విఐటి, ఎస్ఆర్ఎం, సెంటురియన్, కెఆర్ఇలు వంటి ఇండియా మరియు విదేశాల్లో మంచి కీర్తి ప్రైవేటు సంస్థలకు (ఆసక్తి వ్యక్తీకరణ) ఉద్దేశాలకు ఉన్నత విద్యా శాఖ 11 లేఖలు జారీ చేయడమయింది. 10 సంవత్సరాలలో 1,72,982 మందికి పైగా రూ.11,360 కోట్ల విలువైన పెట్టుబడులు తీసుకురావడానికి ఆశించడమయింది.

6 ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినన్స్ (ఐఓఇ) అవసరమైన స్థానానికి మరియు ప్రపంచ తరగతి సంస్థలలోనికి అవసరాన్ని అందించేందుకు రాష్ట్రానికి కేటాయించబడినది.

కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణం కోసం శంఖుస్థాపన చేయడమయింది. క్లస్టర్ యూనివర్సిటీ చట్టాన్ని ప్రభుత్వం ఆమోదించాల్సివుంది. సుమారు 7 నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు ఒక పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయడమయింది.

## 4. విద్యలో పరివర్తన కోసం సాంకేతికతను & ఆధునిక మౌలిక సదుపాయాలను ఉపయోగించడం :

నాణ్యమైన విద్యా లభ్యతను మెరుగుపరచడానికి, తరగతి బోధనను అభివృద్ధి చేయడం, అభ్యసన వనరులను సులభంగా , నేరుగా మరింత భరించదగు విధానంలో టీచర్లు, విద్యార్థులకు సమకూర్చడానికి సాంకేతికతను అధునాతన మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవాలని భావిస్తున్నది.

ఫలితంగా, రాష్ట్రంలో ప్రతి కళాశాల మరియు పాలిటెక్నిక్‌లలో డిజిటల్ మరియు వర్చువల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం క్రింద చొరవ తీసుకుంటున్నది. 2014-15 సంవత్సరంలో తరగతి గదులలో ఏ డిజిటల్ అవస్థాపన లేదు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ సౌలభ్యాన్ని సమకూరుస్తూ డిజిటల్ తరగతి గదులతో (నూటికి నూరు శాతం) 46 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు మరియు 62 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లను సమకూర్చడమయింది. వర్చువల్ తరగతి గదుల ద్వారా పారిశ్రామిక సెమినార్లను ప్రారంభించడమయింది. సుదూర మరియు పారిశ్రామికేతర ప్రాంతాలలో ఉన్న పాలిటెక్నిక్‌లకు ఈ సెమినార్ల ద్వారా ప్రయోజనం చేకూరింది. రెండు నెలల కాలంలో పాలిటెక్నిక్ లలో వివిధ బ్రాంచిల నుండి 7432 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పిస్తూ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు 20 పారిశ్రామిక సెమినార్లను నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ లన్నింటికి డిటిటల్ తరగతి గదులు ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు సుదూర ప్రాంతాలలో అతిపెద్ద అవరోధాన్ని ఛేదించే నాణ్యతగల ఉపాధ్యాయుల లభ్యత ఉంది.

అందుచేత, ఈ సమస్యను పరిష్కరించడానికి, సుదూర ప్రాంతాలలో ఉన్న ఉపాధ్యాయులు దూరంగా లేదా సుదూర భౌగోళిక ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులకు భోధించటానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 191 వర్చువల్ తరగతి గదులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

యుజి కోర్సుల కోసం ప్రవేశాలు కోరే విద్యార్థులకు దానిని సులభతరం, వ్యయ ప్రభావం మరియు పారదర్శకం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలకు సంబంధించి 2018-19 లో మొట్టమొదటిసారి ఆన్‌లైన్ ప్రవేశాన్ని చేపట్టడమయింది.

## 5. ఉన్నత విద్య ఫ్యాకల్టీ కోసం సామర్థ్య రూపకల్పన

2018-19 సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని దాదాపు 400 మంది ఫ్యాకల్టీ సభ్యులకు బోధన/అభ్యసనలో ఈ ఆధునాతన పనిముట్లను వినియోగించడానికి వాటిని సమకూర్చేందుకు మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు (మూక్/మూడుల్/ప్లికర్స్ మరియు ఓపెన్ ఎడ్యుకేషన్ రీసోర్సెస్ (ఓఇఆర్) పై వరంగల్ నిట్ లో శిక్షణ ఇవ్వడమయింది. శిక్షణలో, కంటెంట్ జనరేషన్ మరియు కోర్సు అభివృద్ధిని కూడా బోధించడమవుతున్నది. ఈ 400 మంది ఫ్యాకల్టీ సభ్యులు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారు. తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ఫ్యాకల్టీ సభ్యులు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తారు. తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ఫ్యాకల్టీ మరియు విద్యార్థులకు బోధిస్తారు.

**ఫ్యాకల్టీ రిక్రూట్ మెంట్ :** ప్రభుత్వ ఉత్తరువులను జారీ చేయడమయింది.

1. **రాష్ట్ర విశ్వవిద్యాలయాలు :** మొత్తం 1385 బోధనా పోస్టులు (ప్రొఫెసర్ – 100, అసోషియేట్ ప్రొఫెసర్ – 175, అసిస్టెంట్ ప్రొఫెసర్స్-1110.
2. **కళాశాల విద్య :** 361 మంది లెక్చరర్లను రిక్రూట్ చేసి (2018 లో) ఏపిహెచ్ఆర్‌డిఐ లో 2 వారాల పాటు ఇండక్షన్ శిక్షణను ఏర్పాటు చేయడమయింది. దాదాపు 308 మంది ఫ్యాకల్టీ సభ్యుల కోసం ఏపిపిఎస్‌సి త్వరలో ప్రకటన జారీ చేయబోతున్నది.

## 6. రాష్ట్ర ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా)

రూసా క్రింద ఉన్నత విద్యలో మౌలిక సదుపాయాలను పటిష్ట పరచే నిమిత్తం మౌలిక సదుపాయ గ్రాంట్లుగా రూ.247 కోట్లు మంజూరు చేయడమయింది. రూసా II క్రింద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మౌలిక సదుపాయ గ్రాంట్లుగా రూ.128 కోట్లు మంజూరు చేయడమయింది. అదనపు సెమీనార్ హాళ్ళు, విశ్రాంతి గది, మరుగుదొడ్లు, క్రీడా సౌకర్యాలతో విద్యార్థులకు సంబంధించిన సదుపాయాలలో పెరుగుదల ఉంది. గ్రీన్ క్యాంపస్ అభివృద్ధిలో భాగంగా 56 కళాశాలలకు గాను 47 కళాశాలల్లో సోలార్ పరికరాలను అమర్చడం ద్వారా పునర్ వినియోగ ఇంధన వనరును వినియోగించడమయింది. పర్యావరణ అనుకూల ప్రాంగణాన్ని తయారు చేయడంలో రూసా ప్రాజెక్టుకు ఇది విలువను జోడిస్తుంది. 10 ఎంబిపిఎస్ లీజు లైను మరియు 100 ఎంబిపిఎస్ వైఫై క్యాంపస్ మున్నగు వాటితో ఫైబర్ గ్రిడ్ నెట్ వర్క్ ను ఏర్పాటు చేస్తూ రూసా కళాశాలలన్నింటిలో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా హాజరులో మెరుగుదల ఇతర సాఫల్యతలలో చేరి ఉన్నాయి.

### రూసా ప్రోత్సాహక చర్యలు

i. రూ. 12 కోట్ల వ్యయంతో 6 కొత్త మాదిరి డిగ్రీ కళాశాలలు
ii. రూ.55 కోట్ల వ్యయంతో కర్నూలులో ఒక క్లస్టర్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేయడమయింది.

iii. రూసా 2వ దశ క్రింద పలు డిగ్రీ కళాశాలలకు రూ.128 కోట్లు మంజూరు చేయడమయింది.

iv. ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఒక్కొక్కదానికి రూ. 100 కోట్లు మరియు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి రూ.50 కోట్లు మరియు ఎస్‌పిఎంవి విశ్వవిద్యాలయానికి 20 కోట్లు మంజూరు చేయడమయింది.

## 7. రాష్ట్రంలో శిక్షణ పొందిన భారీ మానవ సంపదను సృష్టించడం

గడచిన 4 సంవత్సరాలల 8.66 లక్షల మంది లబ్ధిదారులకు వర్తింపచేయడమయింది. ఏపిఎస్ఎస్‌డిసి మరియు విద్యా శాఖ నిర్వహించిన ఈ క్రింది శిక్షణ కార్యక్రమాలలో ఇప్పటి వరకు 1,78,649 మంది విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమయింది.

- విద్యార్థులకు 250 గంటల ఉద్యోగ ప్రాధాన్యత గల శిక్షణను కల్పిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో 131 జవహర్ విజ్ఞాన కేంద్రాల (జెకెసిలు) ను ఏర్పాటు చేయడమయింది. నిర్వహించిన పలు ఉద్యోగ మేళాలలో శిక్షణ పొందిన 18727 మంది విద్యార్థులకు ఉద్యోగాలను కల్పించడమయింది.
- పాలిటెక్నిక్ మరియు వృత్తివిద్యా కళాశాలలో 40 విజ్ఞాన కేంద్రాలను (6 ప్రతిభా కేంద్రాలు + 34 సాంకేతిక విజ్ఞాన నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు) ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 67,246 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడమయింది. విజ్ఞాన కేంద్రాలలో శిక్షణ పొందిన ఐటిఐ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉద్యోగ మేళాలను నిర్వహించి ఇప్పటి వరకు 458 మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడమయింది.

- విద్యార్ధులు మరియు అధ్యాపకులకు సాంకేతిక శిక్షణను అందిస్తూ 70 పాలిటెక్నిక్ లలో సిస్కో అకాడమీలను ఏర్పాటు చేయడమయింది.
- తప్పనిసరి వృత్తి శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్ అవకాశాలు మరియు నైపుణ్యాభివృద్ధి, విద్యార్ధులకు ఉపాధిస్థాయిలు మరియు ఉపాధి అవకాశాలలో గణనీయమైన మెరుగుదల ఫలితాన్ని ఇచ్చింది.
- భావ వ్యక్తీకరణ మరియు ఉపాధి నైపుణ్యాల కోసం 86,000 మంది విద్యార్ధులు మరియు 2000 మంది అధ్యాపకులకు ఆంగ్ల భాష భావవ్యక్తీకరణ నైపుణ్యాలను కల్పించడానికి బ్రిటీష్ కౌన్సిల్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామి అయింది. దీని ఫలితంగా కాన్ సెంట్రిక్ వంటి కంపెనీలు వారికి ఉత్తమ ప్యాకేజీలు కల్పిస్తూ శిక్షణ పొందిన విద్యార్ధులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి.

## 8. జ్ఞానభేరి

ఆంధ్రప్రదేశ్ ను విద్యా కేంద్రంగా పరివర్తన చెందించే దార్శనికతతో మరియు రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన భారీ మానవ సంపదను సృష్టించడానికి మన విద్యా వ్యవస్థలోని అంతిమ లబ్ధిదారులకు సందేశమివ్వడానికి అంటే, ఆంధ్రప్రదేశ్ పౌరులకు నాణ్యమైన జీవనాన్ని మెరుగుపరడంలో విద్యార్ధులు మరియు ఉన్నత విద్యా శాఖ యొక్క పరివర్తన దిశగా వారిని సున్నితత్వం చేయడానికి గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు అనేక ఉన్నత విద్యా సంస్థలను సందర్శించారు.

### సందర్శన ఇతర లక్ష్యాలు

i. ఉన్నత విద్యకు సంభోదించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క చర్యల గురించి విద్యార్ధులలో చైతన్యం వ్యాప్తి చేయడం.

ii. ఉన్నత విద్య యొక్క ప్రస్తుత దశపై విద్యార్థుల నుండి అభిప్రాయాలు తెలుసుకొని భవిష్యత్ కోసం మార్గ సూచీని వెలువరిస్తుంది.

iii. క్రీడలు మరియు పాఠ్యాంసేతర కార్యకలాపాలు పై కేంద్రీకరిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడం.

iv. ఉన్నత విద్యలో పెట్టుబడిపై సామాజిక మరియు ఆర్థిక ప్రతిఫలం గురించి విద్యార్థులలో గొప్ప చైతన్యాన్ని కల్పించడం

v. విద్యార్థులలో వ్యవస్థాపకత స్ఫూర్తిని ప్రోత్సహించడం.

ఐదు విశ్వవిద్యాలయాలు అవి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (గుంటూరు), ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయం (విశాఖపట్టణం), కృష్ణా విశ్వవిద్యాలయం (కృష్ణా) శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం (చిత్తూరు) మరియు యోగి వేమన విశ్వవిద్యాలయం (కడప)లు 2563 మంది అధ్యాపకులు మరియు 57,260 మంది విద్యార్థులు పాల్గొనగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## 9. ఇతర చర్యలు

విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఒక సమతుల్యతను కల్పించడానికి వారి యొక్క శాస్త్రీయ స్వభావం మరియు సృజనాత్మక ఆలోచనను అభివృద్ధి చేయడానికి 2018-19 వ సంవత్సరం నుండి 'ఏపి పాలిటెక్ ఫెస్ట్' ను ప్రవేశపెట్టడమయింది. జిల్లా స్థాయిలో 2771 ప్రాజెక్టును ప్రదర్శించి వాటిలో నుండి 309 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి, 2018, సెప్టెంబరు 23, 24న విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్ర ప్రదర్శనలో ప్రదర్శించడమయింది.

విద్యార్థుల యొక్క అభ్యసన అనుభవాన్ని మెరుగుపరచడానికి నూతన వ్యవస్థలన ప్రవేశపెట్టడానికి చర్యలు చేపట్టడమయింది. 2015-16లో ప్రతిష్ట వ్యవస్థ ఆధారిత ఐచ్ఛికాన్ని ప్రవేశపెట్టడంలో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ రాష్ట్రంగా ఉన్నది. ఇది మరింత ప్రతిష్ట

మరియు నైపుణ్యాలు పొందడానికి విద్యార్థులకు విస్తృతమైన ఐచ్ఛికాన్ని మరియు స్వేచ్ఛను ఇస్తుంది. ఇది బహుళరంగాల అభ్యసనాన్ని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా విద్యా సంవత్సరంలో సెమిస్టర్ పద్ధతిని ప్రవేశపెట్టడంతో అధ్యయన భారాన్ని తగ్గించడమయింది. 2017-18 విద్యా సంవత్సరం తరువాత నుండి స్వయంప్రతిపత్తి కళాశాలలో 25 నూతన మార్కెట్ ఆధారిత పునర్ వ్యవస్థీకరణ కోర్సులను రూపొందించి ప్రవేశపెట్టడమయింది. డేటా సైన్స్, ఇంటర్నెట్ఆఫ్ థింగ్స్, ఆక్వాకల్చర్ టెక్నాలజీ, సీడ్ టెక్నాలజీ మరియు ఫంక్షనల్ ఇంగ్లీషు కొన్ని ప్రాధాన్యాత కోర్సులుగా ఉన్నాయి.

పాలిటెక్నిక్ పాఠ్యప్రణాళికను నవీకరించి, 2017 నుండి పరిశ్రమలకు సంబంధించినవిగా చేయడమయింది. నూతన పాఠ్యప్రణాళికలో ఆరు నెలల తప్పనిసరి పారిశ్రామిక శిక్షణను ప్రవేశపెట్టడమయింది.

## టెక్ 2018 మరియు ఇంటిలిజెంట్ – హబ్

2017-18లో విశాఖపట్టణంలో హ్యూమానిటి (టెక్) కోసం 2017, 2018 3 రోజుల విద్యా పరివర్తన సదస్సు జరిగింది. ప్రశాంతమైన మరియు సుస్థిర సమాజాల నిర్మాణం కోసం డిజిటల్ శిక్షణలు – భావన క్రింద యునెస్కో ఎంజిఐఇపి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించడమయింది. కుమ్మరిపాలెం, విశాఖపట్టణం వద్ద ఆంధ్రప్రదేశ్ ఇంటిలిజెంట్ గ్లోబల్ హబ్ ఫర్ డిజిటల్ శిక్షణల (ఐజిహెచ్‌డిపి) ఏర్పాటు కోసం సమావేశం సందర్భంగా యునెస్కో ఎంజిఐఇపి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక భాగస్వామ్య ఒప్పందంపై సంతకం చేయడమయింది. 2018 కాలంలో సమావేశంలో 50 దేశాల నుండి 1000 మంది పైగా

ప్రతి నిధులు పాల్గొన్నారు. 2018, డిసెంబరు 13న గౌరవ ముఖ్యమంత్రి గారు విశాఖపట్టణం జిల్లాలో ఐ-హబ్ కు శంకుస్థాపన చేశారు.

**2018 టెక్ ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి.**

ఎ. అన్ని బిఇడి మరియు డిఇడి కళాశాలలలో శ్యాంసంగ్ స్మార్ట్ తరగతులను ప్రారంభించడం.

బి. డై స్లెక్షియా : డాలి కోసం మొట్ట మొదటి ప్రపంచ సార్వత్రిక స్క్రీనింగ్ యాప్ ను ప్రారంభించడం.

సి. డిజిటల్ శిక్షణ కోసం ఇంటెలిజెంట్ గ్లోబల్ హబ్ కోసం డిజైన్ విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రకటన.

డి. డిజిటల్ అభ్యసనపై మార్గదర్శకాలను ఆహ్వానిస్తూ వైజాగ్ ప్రకటనను అన్వయించుకోవడం.

రూ.374 కోట్ల పెట్టుబడితో ఐ-హబ్ ను ఏర్పాటు చేయడమయింది.

## ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వివిధ సంస్థల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నది. అన్ని స్థాయిలలో ఆరోగ్య సంరక్షణ బట్వాడా వ్యవస్థను పటిష్టపరుస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నది.

హెచ్.ఎం.ఎఫ్.డబ్ల్యు శాఖ 7548 ఉప కేంద్రాలలో 1147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య సేవలను ; 195 కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, 28 ఏరియా ఆసుపత్రులు, 13 జిల్లా ఆసుపత్రుల ద్వారా మాధ్యమిక ఆరోగ్య సేవలు ; మరియు 23 బోధనా ఆసుపత్రుల ద్వారా తృతీయ ఆరోగ్య సేవలను అందిస్తున్నది.

రాష్ట్రం పరిధిలోపల ఆరోగ్య సంరక్షణ బట్వాడాను తదుపరి పటిష్టపరచేందుకు ఈ క్రింది ప్రధాన కార్యక్రమాలు / పథకాలను అమలు చేస్తున్నది.

### I. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య కార్యక్రమాలు / సేవలు

### 1. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ :

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన నూతన తల్లులకు తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ అనే ప్రత్యేక వాహనాల ద్వారా (ఆసుపత్రి నుండి ఇంటికి) తరలించే సేవలను అందించడమవుతుంది. ఈ సర్వీసు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన రవాణాను అందిస్తున్నది. ఎం.ఎం.ఆర్ మరియు ఐ.ఎం.ఆర్ లను తగ్గించేందుకు తోడ్పడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇంటికి ప్రసవానంతర మహిళ, శిశువు మరియు ఒక అటెండెంటును పంపడమవుతుంది.

**పురోగతి :**

- ✓ ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటి నుండి తల్లి బిడ్డ సర్వీసులను **7,19,512** మంది ప్రసవించిన మహిళలు వినియోగించుకొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా **279** వాహన శ్రేణిని ఉపయోగించడమయింది.

## 2. ఎన్.టి.ఆర్ బేబి కిట్ :

ప్రజారోగ్య కేంద్రాలలో ప్రసవించిన గర్భిణీలందరికీ శిశు మరణాల రేటును (ఐఎంఆర్) తగ్గించే ఉద్దేశంతో ప్రసవం అయిన వెంటనే ఎన్.టి.ఆర్ బేబి కిట్ ను అందించడమయింది. బేబి కిట్ లోని వస్తువుల జాబితాలు ఈ విధంగా ఉన్నాయి.

- ➢ బేబి రాప్, బేబి టవల్, యాంటిసెప్టిక్ లోషన్ (తల్లి చేతులు కడుక్కోవడం కోసం), అంబ్రెల్లా నెట్.
- ➢ ఇప్పటి వరకు మొత్తం **6,91,481** బేబికిట్లను సమకూర్చడమయింది.

## 3. చంద్రన్న సంచార చికిత్స (సి.ఎస్.సి) :

సి.ఎస్.సి అంటే "ప్రైమరీ మెడికల్ కేర్ ఆన్ వీల్స్" అని అర్థం. **5** కి.మీ వ్యాసార్థం లోపల (గుర్తించబడిన **13573**) ఎటువంటి ఆసుపత్రులులేని ఏదేని గ్రామానికి **292** మొబైల్ మెడికల్ యూనిట్ల సహాయంతో ప్రతినెలా నిర్ణయించిన రోజులలో వైద్య సేవలను సమకూర్చడమవుతుంది. డయాబెటీస్, హైపర్ టెన్షన్, మూర్ఛ వ్యాధి, అంటువ్యాధులు, ఎ.ఎన్.సి/పి.ఎన్.సి చెక్ అప్ లను మరియు సాధారణ వ్యాధులను పరిశీలించి, చికిత్స చేయడమవుతుంది.

మొబైల్ మెడికల్ యూనిట్ లో వైద్యుడు, నర్సు, ల్యాబ్ టెక్నిషియన్ మరియు ఫార్మాసిస్టు ఉంటారు. 50 రకాల ఔషధాలను పంపిణీచేయడమవుతున్నది. సి.ఎస్.సిలో ఇ.సి.జి తో సహా 9 డయాగ్నస్టిక్ పరీక్షలను నిర్వహించడమవుతుంది.

**పురోగతి :**

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి :

- 4,02,912 క్లినిక్‌లను నిర్వహించడమయింది. ఈ సేవలను 1,30,79,243 మంది రోగులు వినియోగించుకున్నారు.
- 46,76,926 పరీక్షలను నిర్వహించడమయింది. 1,04,89,515 ఔషధాలను జారీ చేయడమయింది. మారు మూల గ్రామాలలో అవసరమైన వారి కోసం వైద్య సేవల లభ్యత అందుబాటుకు సి.ఎస్.సి వీలుకల్పిస్తుంది..

## 4. జాతీయ ఉచిత డయాలసిస్ కార్యక్రమం

పేదలకు ఉచిత డయాలసిస్ సర్వీసులు కల్పించడానికి జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) లో భాగంగా 2016లో డయాలసిస్ కార్యక్రమాన్ని ప్రారంభించడమయింది. రాష్ట్ర సహాయంతో ప్రస్తుతం పని చేస్తున్న కేంద్రాలకు అదనంగా కిడ్నీ వ్యాధి రోగులకు నాణ్యమైన సేవలు అందుబాటులో ఉంచుతూ పిపిపి పద్ధతిలో 13 జిల్లాలన్నింటిలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. లేనట్లయితే ఇది వారికి జీవితాంతం భరించలేని ఖర్చుగా ఉంటుంది.

**పురోగతి :**

- ఇప్పటి వరకు **1,09,601** కంటే ఎక్కువ సెషన్లు నిర్వహించడమయింది. **5,946** మంది రోగులు ఉచిత డయాలసిస్ ను వినియోగించుకున్నారు.
- ప్రభుత్వ రంగంలోని **13** జిల్లాలలో మొత్తం **48** ఉచిత డయాలసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఎన్.టి.ఆర్ భరోసా క్రింద డయాలసిస్ రోగులకు రూ.**2500/-**ల నెలవారీ ఫించనను అందించడమయింది. ఎన్.టి.ఆర్ వైద్య సేవ క్రింద ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసీస్ చేయించుకుంటున్న రోగులకు పింఛను సదుపాయాన్ని అందించడమవుతున్నది.

## 5. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు

స్వంత వ్యయాన్ని తగ్గించడానికి మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడానికి, పట్టణ పేదలకు, మురికివాడల నివాసితులకు ఉచితంగా స్పెషాలిటీ సర్వీసులు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సర్వీసులు **365** రోజుల అందుబాటులో ఉంటాయి.

ఇ.యు.పి.హెచ్.సి సందర్శించే ఎవరైనా లబ్ధిదారు మొదటి కౌంటరులో నమోదు చేసుకోని తరువాత డాక్టరు నుండి వైద్య సలహాను పొందుతారు. కార్డియాలజీ, అర్థోపెడిక్స్, రుమటాలజి, జనరల్ మెడిసిన్ లేదా ఎండో క్రినాలజిలో ఎవరికైతే స్పెషలిస్టు వైద్య సలహా సేవలు కావాలో వారికి టెలికన్సల్టేషన్ సదుపాయం సమకూర్చడమవుతుంది. ఆ తదుపరి, ల్యాబ్ పరీక్షలు మరియు ఫార్మసీ వద్ద మందుల పంపిణీ జరుగును. ఇక్కడనే డెంగ్యూ, మలేరియా మరియు టిబి పరీక్షలు సహా మొత్తం **32** డయాగ్నస్టిక్ పరీక్షలు చేయబడును.

పురోగతి :

- **75,76,281** మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలను అందించడమయింది. **7,17,881** టెలీ కన్సల్టెన్సీలను నిర్వహించడమయింది.
- **11,51,556** ఇమ్యునైజేషన్లను పూర్తి చేయడమయింది.
- ఇప్పటి వరకు **22,13,658** బయో కెమిస్ట్రీ టెస్టులు, **22,24,003** క్లినికల్ ఫాథాలజీ టెస్టులు, **4,45,114** హెమటాలజీ టెస్టులను నిర్వహించడమయింది.

## 6. ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష (ల్యాబోరేటరీ సేవలు) :-

ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శిస్తున్న రోగులకు ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలను కల్పించేందుకు ఉద్దేశించినదే ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష లేబొరేటరీ సేవలు. రోగి సంరక్షణను పెంచి, లబ్ధిదారుల స్వంత వ్యయాన్ని తగ్గించడంలో ఇది తోడ్పడుతుంది. మొత్తం **13** జిల్లాల వ్యాపితంగా **7** మదర్ ల్యాబ్ లు, & **98** ప్రాసెసింగ్ ల్యాబ్ లతో సహా ప్రస్తుతం **105** ల్యాబ్ లు నిర్వహణలో ఉన్నాయి. అన్ని **105** ల్యాబ్ లు ఐఎస్ఓ **9001 : 2015** సర్టిఫికేషన్ కలిగి ఉన్నవి. **7** మదర్ ల్యాబ్‌లు ఎన్ఎబిఎల్ గుర్తింపును కలిగివున్నాయి.

ఎన్.టి.ఆర్. వైద్య పరీక్ష లేబరేటరీ సేవల ద్వారా పి.హెచ్.సిలలో **19** డయాగ్నోస్టిక్స్ పరీక్షలకుగాను **7**, గిరిజన పి.హెచ్.సిలలో **22** డయాగ్నోస్టిక్ పరీక్షలకు గాను **12**, సి.హెచ్.సిలు మరియు ఏరియా ఆసుపత్రులలో **42** డయాగ్నోస్టిక్ పరీక్షలకుగాను **21**, జిల్లా ఆసుపత్రులలో **62** డయగ్నోస్టిక్ పరీక్షలకుగాను **40** పరీక్షలు చేయడమయింది.

**పురోగతి :**

- ✓ ఇప్పటివరకు మొత్తం **1,58,52,964** మంది రోగులు ఈ సేవలను వినియోగించుకున్నారు.
- ✓ ఇప్పటివరకు మొత్తం **5,92,88,725** పరీక్షలను నిర్వహించడమయింది.

## 7. ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష టెలీ రేడియాలజీ ఎక్స్-రే :

ఈ కార్యక్రమం క్రింద లైసెన్సు పొందిన సాఫ్ట్ వేర్ తో ఎక్స్-రే ఫిల్మ్ డిజిటలైజేషను, డేటా ట్రాన్స్ మిషన్ ద్వారా టెలీ రేడియాలజీ సేవలను సమకూర్చడమయింది. రిమోట్ హబ్ లో అర్హతగల రేడియాలజిస్టు అధ్యయనం చేస్తారు. డిజిటల్ సంతకంతో చేసిన సవివరమైన నివేదికను సంస్థకు ఆన్ లైన్ లో పంపడమవుతుంది. రాష్ట్ర మంతటా **113** ప్రదేశాలలో సి.హెచ్.సి.లు, ఏరియా మరియు జిల్లా ఆసుపత్రులలో ఈ సౌకర్యం లభ్యంగా ఉంది

**పురోగతి :**

- ఈ సర్వీసును మొత్తం **13,20,405** మంది రోగులు వినియోగించుకున్నారు.
- మొత్తం **13,82,974** ఎక్స్-రేలను తీయడమయింది.

## 8. ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష టెలీ రేడియాలజీ సిటి స్కాన్ మరియు ఎం.ఆర్.ఐ :

**15** ప్రాంతాలలో పిపిపి విధానంలో సిటి స్కాన్ మెషీన్లను ప్రారంభించడమయింది. మరియు మరో **5** కేంద్రాలకు టెలి రిపోర్టింగు సదుపాయాన్ని సమకూర్చడమయింది. అంతేగాక, జిల్లా ఆసుపత్రులలో **13** ఎంఆర్ఐ స్కానర్లను ప్రారంభించడమవుతున్నది.

ప్రధానంగా ఎహెచ్ పాడేరు, ఎహెచ్ పార్వతీపురం గిరిజన జనాభాకు సేవ చేస్తున్న ఆసుపత్రులలో ఉన్నాయి.

**పురోగతి**

- ఈ సర్వీసును మొత్తం 1,33,674 మంది రోగులు వినియోగించుకున్నారు.

## 9. బయో మెడికల్ పరికరాల నిర్వహణ సర్వీసులు :-

అన్ని ప్రజారోగ్య కేంద్రాలలో వైద్య పరికరాలతో 24 గంటలూ సర్వీసు కొనసాగించడమే బయో వైద్య పరికరాల నిర్వహణ సర్వీసుల ఉద్దేశం. జిల్లా ఆసుపత్రులు, బోధనా ఆసుపత్రులకు 95 శాతం, సి.హెచ్.సి.లకు 90 శాతం, పి.హెచ్.సి.లకు 80 శాతం నిర్వహణ సమయం ఉండేలా చూడటం ఈ సర్వీసు ఉద్దేశం. ప్రతీ వైద్య పరికరానికి ఒక గుర్తింపు సంఖ్యను ఇవ్వడమవుతుంది.

**పురోగతి :-**

- ✓ 95 శాతం లక్ష్యానికిగాను, 99 శాతం అప్ టైంతో బోధన / స్పెషాలిటి / జిల్లా ఆసుపత్రులు.
- ✓ 90 శాతం లక్ష్యానికిగాను 99 శాతం అప్ టైంతో ఏరియా / కమ్యూనిటి ఆసుపత్రులు మొత్తం 11788 పరికరాలను కలిగి ఉన్నాయి.
- ✓ 80 శాతం లక్ష్యానికిగాను 99.7 శాతం అప్ టైంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.

## 10. 108 సేవలు :-

ఏదేని అత్యవసరంలో ఉన్న ప్రజలకు 108 అత్యవసర స్పందన సర్వీసు 24/7 ఉచిత సర్వీసుగా ఉంది. ల్యాండ్ లైన్ లేదా ఏదేని మొబైల్ నుండి టోల్ ఫ్రీ నెంబరు అందుబాటులో ఉంటుంది. సేవల కోసం మొత్తం 468 అంబులెన్సులు ఉన్నాయి. సర్వీసులోని ముఖ్యంశాలు.

- అంబులెన్సు నుండి ఆసుపత్రికి రక్షణను కొనసాగించడానికి వీలుకల్పిస్తూ, ఆసుపత్రి ఫ్రంట్ డెస్క్ ను 19 ఆసుపత్రులు - 8 జిల్లా మరియు 11 బోధనా ఆసుపత్రులలో ఏర్పాటు చేయడమయింది.
- ఇ-పేషెంట్ రక్షణ రికార్డు మరియు అత్యవసర రోగుల వివరాలను సకాలంలో నమోదు చేసేందుకు అంబులెన్సులలో ట్యాబ్.
- ఇఎంటిల కోసం ఆరోగ్య రంగ నైపుణ్య కౌన్సిల్ శిక్షణా ధృవీకరణ నిబంధన.
- 2018, డిసెంబరు 27 నాటికి ప్రస్తుతమున్న 468 వాహన శ్రేణికి 177 ప్రైవేటు అంబులెన్సులను చేర్చి, వాటితో 108 సర్వీసులను ప్రవేశపెట్టడమయింది.

## 11. ముఖ్యమంత్రి ఇ-నేత్రా కేంద్రం

నేత్ర లోపం గల వారికి అత్యంత నాణ్యత కలిగిన నేత్ర చికిత్సను కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 115 ఇ-నేత్రా కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది. ఈ సేవను ఒక హబ్ మరియు స్పోక్ మోడ్‌లో కూడి అందించడమవుతుంది. ఈ కేంద్రాల ద్వారా ప్రత్యేకంగా అందించే సేవలలో ఫండస్, రెటినోపతి, గ్లైకోమా, రెఫ్రాక్షన్ పరిశీలన చేరివున్నాయి. లబ్ధిదారు తన నేత్రాలను పరీక్షించుకునేందుకు దగ్గరలోని ఇ-నేత్రా క్లినిక్‌లను సందర్శిస్తారు. హబ్‌లో నివేదికను

రూపొందించడమవుతుంది. నివేదిక ఆధారంగా చికిత్సను ప్రారంభించడమవుతుంది. నివేదిక సిఫారసుల ఆధారంగా అద్దాలను మార్చడం / కళ్లజోళ్లు ఉచితంగా సమకూర్చడమవుతుంది.

**పురోగతి :**

- సందర్శించిన లబ్ధిదారులు 6,67,796, రిఫ్రాక్షన్ పరీక్షలు 6,25,932 మరియు 1,55,013 ఫండస్ పరీక్షలను పూర్తి చేయడమయింది. 4,55,522 కళ్లజోళ్ళను జారీ చేయడమయింది.

## 12. లినెన్, లాండ్రీ సర్వీసులు :-

7 రోజుల పాటు 7 భిన్న రంగుల కోడ్ లతో శుభ్రమయిన, ఆరోగ్యకరమయిన పక్కదుప్పట్లు, దిండు కవరులను రాష్ట్రంలో సరఫరా చేస్తున్నారు. ఈ కార్యక్రమం క్రింద 6,06,829 పక్కదుప్పట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 13,298 పడకలు వర్తింపులో ఉన్నాయి. పక్కదుప్పట్లను 60 ఉతుకుల తరువాత వాటి స్థానంలో క్రొత్త వాటిని ఉంచడమయింది.

## 13. ముఖ్యమంత్రి బాల సురక్ష (ఆర్.బి.ఎస్.కె)

ముఖ్యమంత్రి బాల సురక్ష అనే చొరవను 0-18 సంవత్సరాల వయోవర్గంలోని బాలలను అశక్తతలతో కలుపుకొని 4 వ్యాధులు – జనన లోపాలు, వ్యాధులు, తగ్గుదలలు, ఎదుగుదల ఆలస్యాలను పరీక్షించడానికి ఉద్దేశించడమయింది. అస్వస్థతతో వుండి పరీక్షించబడిన బాలలకు ఉచితంగా టెర్షియరీ స్థాయిలో శస్త్ర చికిత్సలతో కలుపుకొని తదనంతర చికిత్సను అందిస్తారు.

**ప్రాసెస్ :**

- తల నుండి పాదం వరకు పరీక్షించడానికి 28 కేటగిరీల పరికరాలు అందుబాటులో ఉన్నాయి.
- ప్రతి బృందంలో ఇద్దరు వైద్యాధికారులు (ఎంబిబిఎస్ & ఆయుష్) మరియు ఇద్దరు ఏఎన్ఎంలు పరీక్షలను జరుపుతారు.
- బాలల ఆరోగ్య వివరాలను రియల్ టైం లో స్వీకరించి, ప్రత్యేక ఉద్దేశిత వెబ్ సైట్ లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డును నిర్వహించడమవుతుంది.
- ప్రతి శిశువుకు ఐదు సంవత్సరాల కోసం ప్రత్యేక ఆరోగ్య బుక్ లెట్ ను సమకూర్చడమవుతుంది.
- పాఠశాల బాలలందరిని వారి సంబంధిత పాఠశాలల్లోనూ, గ్రామంలోని ఎడబ్ల్యుసిలలో ప్రాధాన్యతపై పరీక్షించడమవుతంది.

450 సంచార ఆరోగ్య బృందాలు 55,606 ఎడబ్ల్యుసిలలో పుట్టిన వారి నుండి 5 సంవత్సరాల వరకు గల 29,87,039 మంది బాలలను, 46,967 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు గల 40,10,869 మంది విద్యార్థులను, 664 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 2,21,122 మంది విద్యార్థులను పరీక్షించాయి.

## 14. మెరుగైన రోగ నిర్ధారణ సాధన ద్వారా టిబిని తగ్గించడం

- రియల్ టైం పాలిమెరెస్ చైన్ రియాక్షన్ (ఆర్‌టిపిసిఆర్) అత్యంత సున్నితమైనది మరియు 90 శాతం కంటే ఎక్కువ లక్షణాలలో టిబిని రోగ నిర్ధారణ చేస్తుంది

మరియు ఒక గంటలో రిఫాంపిసిన్ నిరోధకతను గుర్తించి ఔషధ నిరోధక టిబిని గుర్తించడానికి సాంప్రదాయ పద్ధతులలో రెండు నెలలు పడుతుంది.

- ట్రూ నేట్ యంత్రం ద్వారా ఆర్‌టిపిసిఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా టిబి మరియు ఔషధ నిరోధకతను చాలా త్వరగా నిర్ధారిస్తారు మరియు ప్రారంభంలోనే చికిత్సను ప్రారంభించడం ద్వారా వ్యాధి వ్యాప్తి నిలిపివేయబడుతుంది.

## 15. ఏపిఇఆర్‌ఎక్స్ యాప్

- ఈ రోజుల్లో అనారోగ్య నిరోధకత మరియు మల్టీ డ్రగ్ – రెసిస్టెంట్ టిబి (ఎండిఆర్-టిబి) చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయి. బహుళ – ఔషధ నిరోధక క్షయ వ్యాధి నుండి టిబి ఔషధాల యొక్క సరిపడని లేదా అక్రమ నిర్వహణ ద్వారా సృష్టించబడుతుంది. అక్రమ మరియు అహేతుక అమ్మకం మరియు టిబి ఔషధాల పంపిణీ కూడా ఔషధ నిరోధకత అభివృద్ధికి గల కారణాలలో ఒకటి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనువర్తనం ఆధారిత ప్రిస్క్రిప్షన్ మరియు యాంటీ ట్యూబరిక్యులర్ ఔషధాల అనువర్తన ఆధారిత ఉపయోగానికి తక్కువ ధర పరిష్కారాన్ని తీసుకువచ్చింది.
- ఏపిఇఆర్‌ఎక్స్ అనేది ఒక గూగుల్ ప్లే స్టోర్ ఆధారిత అప్లికేషన్. వైద్యులు మరియు రసాయన శాస్త్రవేత్తలకు ఇది ఒక ఇ-ప్రిస్క్రిప్షన్ మరియు మళ్లింపు వేదిక. ఇక్కడ వారు సూచించినట్లుగానే టిబి మందులు మరియు కెమిస్టులు అవే ఔషధాలను పంపిస్తారు.
- ఈ అనువర్తనం (యాప్) పేషెంట్ భద్రతను మెరుగుపరుస్తుంది. మందుల చీటీలను కోల్పోవడాన్ని తగ్గిస్తుంది. మందుల కట్టుబాట్లను మెరుగుపరుస్తుంది. ఔషధ చరిత్ర యొక్క స్వంత నిర్వహణను సాధ్యం చేస్తుంది. ఎవరేని వైద్యులకి అందుబాటులో ఉంటుంది.

## 16. మహాప్రస్థానం:-

రాష్ట్ర పరిధిలోపు ఆసుపత్రుల నుండి మృతుల నివాసాలకు మృతదేహాలను గౌరవప్రదంగా తరలించడాన్ని 20-06-2017 తేదీనుండి ప్రారంభించడమయింది. ప్రస్తుతం 11 బోధనా ఆసుపత్రులు, 6 ఏపివివిపి ఆసుపత్రులలో 53 వాహనాలను నిర్వహణలో ఉంచడమయింది. ఈ వాహనాలు మొత్తం 30,671 ట్రిప్పులను వేసి 28,85,969 కి.మీ.ల దూరాన్ని వర్తింపులోకి తేవడమయింది.

## 17. ఆసుపత్రులలో నాణ్యమైన సంరక్షణ :

### i) ఆసుపత్రి పారిశుద్ధ్యం & పర్యవేక్షణ వ్యవస్థ :-

11 బోధనాసుపత్రులు, 11 స్పెషాలిటీ ఆసుపత్రులు, 8 జిల్లా ఆసుపత్రులు, 33 ఏరియా ఆసుపత్రులు, 3 ఎంసిహెచ్ కేంద్రాలు మరియు 2 సి.హెచ్.సి.ల పరిధిలో రాష్ట్ర వ్యాపితంగా 2016, జూన్ లో పారిశుద్ధ్యం, భద్రత మరియు చీడలు & ఎలుకల నియంత్రణ విధానాన్ని ప్రారంభించడమయింది. వివిధ చెక్ పాయింట్లను ఒక దగ్గరకు చేర్చి, పిదప సరాసరి పారిశుధ్య స్కోర్ లను తయారు చేయడానికి హెచ్.ఎస్.ఎం.ఎస్ అప్లికేషను ఉపయోగపడుతుంది.

- గత సంవత్సరాలతో పోల్చినప్పుడు ఆసుపత్రులలో పరిశుభ్రత & పారిశుద్ధ్యం స్థాయి 70 శాతం కంటే ఎక్కువగా మెరుగుపడింది.
- అన్ని ఆసుపత్రుల కట్టడాలు సి.ఎఫ్.యు (కాలిఫోరం యూనిట్లు) లలో 100 శాతం నెగిటివ్ స్వాబ్ కల్చర్స్ ఎయిర్ పోర్టు & సినిమా హాళ్ల కంటే మెరుగ్గా ఉన్నాయి.

## ii) సి.హెచ్.సి పారిశుద్ధ్యం :

- ✓ పారిశుద్ధ్య కార్యక్రమం క్రిందకు మొత్తం 115 సి.హెచ్.సిలను తేవడమయింది. 2019లో పారిశుద్ధ్య కార్యక్రమం క్రింద మిగిలిన 80 సి.హెచ్.సిలను తేవడం జరుగుతుంది.

## iii) ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టం :

రాష్ట్రంలోని అన్ని బోధనా ఆసుపత్రులలో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టంను ప్రవేశపెట్టడమయింది. ఈ సర్వీసులో 428 ఫ్రంట్ డెస్క్ మేనేజర్లు, మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్లు ఉన్నారు. వీరు ఆసుపత్రులలో ఓపి, ఐపికి సంబంధించి ఇ-రిజిస్ట్రేషన్ చేస్తారు.

## iv) ఆటో-డిజేబుల్ సిరంజీలు :

వైద్య పరీక్షా సంబంధ ఉద్దేశాలన్నింటి కోసం ఆటో-డిజేబుల్ సిరంజీలను వినియోగించడాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి రాష్ట్రం. దీనిని 2018, ఆగస్టు 16 నుండి ప్రారంభించడమయింది. ఆటో-డిజేబుల్ సిరంజీ విధానం సిరంజీని ఒకసారి మాత్రమే వినియోగించేటట్లు కట్టుదిట్టం చేస్తుంది. సంక్రమణ నివారణలో భాగంగా అన్ని వైద్య పరీక్షా సంబంధ మరియు చికిత్సా సంబంధ కేసులన్నింటిలో ఆటో-డిజేబుల్ సార్వత్రిక వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ ఒక సిరంజీ నుండి ఒక ఇంజెక్షన్‌ను ఇచ్చేలా చూడటమవుతున్నది. క్రాస్-ఇన్‌ఫెక్షన్ సైకిలును అధిగమిస్తూ సంక్రమణల భారాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది.

## v) హరిత ఆసుపత్రులు (ఆసుపత్రులలో సోలార్ రూఫ్ టాప్)

- శాఖకు సంబంధించి ఎటువంటి పెట్టుబడి లేకుండా, రెస్కో రూట్ క్రింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను చేపట్టడానికి 25-02-2018 తేదీన జరిగిన 2018 సిఐఐ భాగస్వామ్య సదస్సులో ఎస్ఇసిఐ (భారతీయ సౌర ఇంధన కార్పొరేషన్) ద్వారా జాబితాను రూపొందించిన ఎన్ఆర్ఇడిసిఏపి మరియు రెండు సర్వీసు ప్రొవైడర్లతో హెచ్ఎం&ఎఫ్డబ్ల్యు శాఖ త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేసింది.
- 13 జిల్లాలన్నింటికి వర్తింప చేస్తూ మొదటి దశలో 23 ఏరియా ఆసుపత్రులు మరియు 22 బోధనా ఆసుపత్రులకు వర్తింపుచేస్తూ 8 మెగావాట్ల ప్రాజెక్టులను ప్రతిపాదించడమయింది.
- హెచ్ఎం & ఎఫ్డబ్ల్యు జీరో పెట్టుబడితో విద్యుత్ బిల్లుపై సంవత్సరానికి 4 కోట్ల రూపాయల పొదుపు ఉంటుంది. అంతేగాక, ఈ ప్రాజెక్టులు సంవత్సరానికి సిఓ2 7350 టన్నులు లేదా 25 సంవత్సరాలకు పైబడి 1.84 లక్షల టన్నుల తగ్గింపునిస్తున్నాయి.

## vi) 15 ఆసుపత్రుల కోసం ఎన్ఏబిహెచ్ గుర్తింపు :–

ఆరోగ్య సంరక్షణ బట్వాడా వ్యవస్థను పెంచి, స్వీయ, బాహ్య మదింపు ప్రక్రియ ద్వారా జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా నిరంతరం, నాణ్యతా, రోగి భద్రతను ప్రోత్సహించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిఎంఇ, ఏపి క్రింద గల 15 బోధనా ఆసుపత్రుల గుర్తింపు కోసం భారత నాణ్యతా మండలితో ఎంఓయును కుదుర్చుకుంది. ఎన్ఏబిహెచ్ కోసం 8 ఆసుపత్రులు ప్రీ-అసెస్ మెంట్ ప్రక్రియను పూర్తి చేశాయి. 7 ఆసుపత్రులు అంతర్గత స్వీయ మదింపులను నిర్వహిస్తూ, ప్రీ-అసెస్ మెంటును తయారు చేస్తున్నాయి.

**vii) డిహెచ్ / ఏహెచ్ / సి.హెచ్.సిల కోసం ఎన్.క్యూ.ఏ.ఎస్. (జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు) : -**

2013, నాణ్యతా హామీ కోసం నిర్వహణాపరమయిన మార్గదర్శకాల ప్రకారంగా జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు అంటే ఎన్.హెచ్.ఎం క్రింద ప్రజా ఆరోగ్య సదుపాయాలలో నాణ్యతా ఆరోగ్య సంరక్షణ బట్వాడాను మెరుగుపరచేందుకు ఉద్దేశించిన ప్రమాణాలు. నాణ్యతా హామీ కార్యక్రమాన్ని 2015-16 లో ప్రారంభించడమయింది. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ క్వాలిటీ ఇన్ హెల్త్ కేర్ (ఐ.ఎస్.క్యూ.యు.ఏ) చే గుర్తించబడిన ఎన్ఏబిహెచ్ తో సమాన గుర్తింపును ఎన్.క్యూ.ఏ.ఎస్ కలిగివుంటుంది.

ఇప్పటివరకు, 7 జిల్లా ఆసుపత్రులలో 6, 34 ఏరియా ఆసుపత్రులలో 13 మరియు 3 మాతా, శిశు ఆసుపత్రులలో 2 ఎన్.హెచ్.ఎస్.ఆర్.సి. చే మదింపు చేయబడి, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖచే ధృవీకరణ పొందాయి. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ధృవీకరణ కోసం మరో 65 సదుపాయాలు వర్తింపులో ఉన్నాయి.

**viii) బోధనా ఆసుపత్రులకు మెడికల్ ఆక్సిజన్**

నిరంతరాయ మెడికల్ ఆక్సిజన్ ను ఏకరీతిగా సరఫరా చేయడం కోసం రాష్ట్ర వైవిధ్య విధానాన్ని అనుసరించి, అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. (2018, సెప్టెంబరు నుండి పిపిపి విధానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బోధనా ఆసుపత్రులన్నింటి కోసం). ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బోధనా ఆసుపత్రులన్నింటికి లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ (ఎల్ఎంఓ) నిరంతరాయంగా సరఫరా చేసేటట్లు సర్వీసు ప్రొవైడరు చూస్తుంది. అంతేగాక, మెడికల్ ఆక్సిజన్ సరఫరా వ్యవస్థ యొక్క ఆపరేషన్, మేనేజ్‌మెంట్ మరియు నిర్వహణకు బాధ్యత వహిస్తుంది.

**ఇ-ఔషధి - ఔషధాల ఆన్‌లైన్ సరఫరా చైన్ మేనేజ్‌మెంట్ :**

ఔషధాలు మరియు శస్త్ర చికిత్సా పరికరాల సేకరణ మరియు పంపిణీ కోసం ఇ-ఔషధి అనేది పూర్తిగా ఆన్‌లైన్ సరఫరా గొలుసు ప్రక్రియ. డిమాండ్‌ను సమకూర్చడం, కొనుగోలు ఆర్డర్లను తీసుకోవడం, సరఫరా, స్వీకరించడం మరియు పంపిణీ వంటి మొత్తం ప్రక్రియను అత్యంత పారదర్శక విధానంలో ఆన్‌లైన్‌లో చేయడమవుతున్నది. ప్రతి వస్తువు యొక్క బఫర్ నిల్వలను కేంద్ర ఔషధ స్టోర్లలో ఉంచడమవుతున్నది. దీని అవసరం దాదాపు మూడు (3) నెలలు ఉంటుంది. సరఫరా ఆలస్యం కావడం లేదా అవసరాలు పెరిగిన సందర్భాలలో ఈ బఫర్ నిల్వలను అత్యవసర పరిస్థితులలో వినియోగించడమవుతున్నది. 1855 ఆరోగ్య శాఖ సంస్థలు, సంచార వైద్య యూనిట్లు మరియు ఇ.యు.పి.హెచ్.సిలలో ఈ సాఫ్ట్‌వేర్‌ను అమలు చేయడమయింది.

**ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత మందుల విధానం**

- **564 (2014-15)** నుండి **751 (2018-19)** వరకు అవసరమైన ఔషధ జాబితా పెరిగింది. **194.8** కోట్ల **(2014-15)** నుండి **402.56** కోట్ల **(2018-19)** కు ఔషధ బడ్జెట్ పెరిగింది. **1.1** కోట్ల **(2014-15)** నుండి **2.65** కోట్ల **(2018-19)** కు లబ్ధిదారుల సంఖ్య కూడా పెరిగింది.

**సదరెం కార్యక్రమం : బిజినెస్ ప్రాసెసింగ్ రీ-ఇంజినీరింగ్**

ఎటువంటి అవాంతరాలు మరియు మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారులు ధృవపత్రాలను పొందడానికి వీలుకల్పిస్తూ వ్యాపార ప్రక్రియ రీ-ఇంజనీరింగు ద్వారా ప్రస్తుతమున్న

దివ్యాంగుల ధృవపత్రాల జారీ విధానాన్ని పూర్తిగా పునరుద్ధరించడమయింది. సదరెం కేంద్రాలుగా 55 ఆసుపత్రులను స్పెషాలిటీ వారీగా గుర్తించడమయింది. 589 మంది స్పెషలిస్టు వైద్యులను డిజిటల్ కీ లతో ఏర్పాటు చేయడమయింది. ధృపత్రాలను ప్రతి శుక్రవారము మధ్యాహ్నం 12:30 నుండి సాయంత్రం 4:30 వరకు జారీ చేయడమవుతుంది.

**రక్తమార్పిడి సేవలు**

రాష్ట్రమంతటా 13 రక్త సేకరణ  మరియు రవాణా వాహనాలు పనిచేస్తున్నాయి. 73 శాతం (2014-15) నుండి 83 శాతం (2018-19) కు స్వచ్ఛంద రక్త సేకరణ మెరుగుపడింది. 4,33,112 యూనిట్ల (2014-15) నుండి 5,24,523 యూనిట్ల (2018-19) మొత్తాల రక్త సేకరణ పెరిగింది. ఏపిబ్లెడ్ సెల్ యాప్ ను ప్రవేశపెట్టడమయింది. ఇది పనిచేస్తున్నది. ఇప్పటివరకు ఈ యాప్ ను 30,426 మంది వినియోగదారులు చురుకుగా ఉపయోగిస్తున్నారు. 110 (2014-15) నుండి 147 (2018-19)కు బ్లడ్ బ్యాంకులు మరియు 54 (2014-15) నుండి 104 (2018-19) కు రక్త నిల్వ కేంద్రాల సంఖ్య పెరిగింది.

**ఎఎన్ఎంలకు మాన్యువల్ రిజిస్టర్లను మార్చడానికి ఏఎన్ఎం డిజి-డిజిటల్ జాబ్ ఎయిడ్**

- ప్రెగ్నెన్సీ, కమ్యూనికేబుల్ మరియు నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు, వ్యాధినిరోధక శక్తి, కుటుంబ నియంత్రణ మొదలగునటువంటి నిబంధనల కోసం కమ్యూనిటీ యొక్క స్క్రీన్ సభ్యులకు సంబంధించిన ఈ అప్లికేషన్ ను ఏఎన్ఎంలు వినియోగించుకోవచ్చు.

- ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజా సాధికార సర్వే మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్‌సిహెచ్ పోర్టలుతో సమన్వయంగా ఉంటుంది.
- వివిధ దరఖాస్తులను తొలగించే అవసరం ఉన్న రోజువారీ పనిని నిర్వహించడంలో ఇది అధికారులకు ఉపయోగకరంగా ఉంటుంది. పేపర్ వర్కులు తగ్గిస్తూ / తొలగిస్తూ వాడుకలో సౌలభ్యతను కట్టుదిట్టం చేస్తూ తెలుగు భాష కలిసివున్న బహుభాషా యాప్.
- అక్టోబరు చివరి వారంలో రాష్ట్రమంతటా బయోమెట్రిక్ సదుపాయం, జిపిఎస్ ట్రాకింగ్, మొబైల్ డివైజ్ మేనేజ్‌మెంట్ మరియు ఏఎన్ఎం డిజితోపాటు ఏఎన్ఎంల అన్నింటికి 12,500 క్రొత్త ట్యాబ్లెట్ పిసిలను సమకూర్చడమయింది.

## ఆరోగ్య మరియు సంరక్షణ కేంద్రాలు

సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించడం, కమ్యూనిటీకి బాగా సుగుమంగా అందుబాటులోకి తేవడమే ఆరోగ్య మరియు సంరక్షణ కేంద్రాల ముఖ్య ఉద్దేశం. స్క్రీనింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 365 ఆరోగ్య మరియు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

1. సెర్వికల్ క్యాన్సర్.
2. ఓరల్ క్యాన్సర్.
3. బ్రెస్ట్ క్యాన్సర్.
4. డయాబెటీస్.
5. హైపర్ టెన్షన్.
6. విజన్.
7. హార్మోనల్ డిసార్డర్స్.

## ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్

2018, డిసెంబరు 13న గౌరవ ముఖ్యమంత్రి ద్వారా ఏఎంటిజెడ్ జాతికి అంకితం చేయడమయింది. ఈ జోనును వైద్య పరికరాల తయారీ కోసం అద్భుతమైన పర్యావరణ విధానంగా అభివృద్ధి చేయడమయింది. బ్యాక్ వార్డ్, ఫార్వార్డ్ లింకేజిలను కూడా అభివృద్ధి చేయడమయింది. రీసెర్చ్, డెవలప్‌మెంట్ బ్యాక్ అప్ మాదిరిగానే ఇందులో ఖనిజ పరికరాల టెస్టింగ్ ధృవపత్రాల ధృవీకరణ, రెగ్యులేషన్, మార్కెటింగ్ ప్రాసెస్ చేరి వున్నాయి. కేంద్ర ప్రభుత్వం యొక్క వివిధ మంత్రులను అనుసరించడం వలన జోనుకు 10 జాతీయ సంస్థలను / కేంద్రాలను తీసుకురావడమయింది. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(i) 10 జాతీయ సంస్థలు / కేంద్రాలు

1. కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ (శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ.
2. ప్రభుత్వ ఇ-మార్కెట్ ప్రదేశ వైద్య పరికరాల విభాగం. (కేంద్ర ప్రభుత్వ వాణిజ్య శాఖ)
3. బయో ఇంజనీరింగ్ పేటెంట్ సెల్ (కేంద్ర ప్రభుత్వ పేటెంట్స్ కంట్రోలర్)
4. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ సెల్ (డిఐపిపి, కేంద్ర ప్రభుత్వం)
5. జాతీయ వైద్య పరికరాల అభివృద్ధి మండలి (డిఐపిపి, కేంద్ర ప్రభుత్వం)
6. మెడి – వ్యాలీ ఇన్‌క్యుబేటర్ (నీతి ఆయోగ్)
7. బయో – వ్యాలీ ఇన్‌క్యుబేటర్ (డిబిటి, కేంద్ర ప్రభుత్వం)
8. హెచ్‌టిఐకు సంబంధించిన ప్రాంతీయ హబ్ (ఆరోగ్య పరిశోధన శాఖ, కేంద్ర ప్రభుత్వం)
9. రేడియేషన్ భద్రత డైరెక్టరేటు (ఎఇఆర్‌బి)

10. ఇండియన్ బయో మెడికల్ స్కిల్ కౌన్సిల్ (నైపుణ్య అభివృద్ధి మంత్రిత్వ శాఖ)

దీనికి అదనంగా

(ii) 4 అంతర్జాతీయ కేంద్రాలు / సచివాలయాలను కూడా ఈ జోనుకు తీసుకురావడమయింది.

1. ఫార్మాకో విజిలెన్స్ అంతర్జాతీయ సంఘం (ఇఎస్ఓపి) – స్వీడన్ / యుకె.
2. ఇసిఆర్ఐ సంస్థ – యుఎస్ఏ.
3. జున్ను బ్రిగ్ సంస్థ – ఆస్ట్రేలియా.
4. డబ్ల్యుహెచ్ఓ ప్రీ-క్వాలిఫికేషన్ సెల్ – డబ్ల్యుహెచ్ఓ జెనీవా.

దీనికి అదనంగా

పారిశ్రామిక ప్రయోగశాలలు మరియు కేంద్రాలు కూడా ఈ జోనులో స్థాపించబడ్డాయి మరియు తయారీ సంస్థలు కూడా ఈ ప్రాంతానికి వచ్చాయి.

- దీనితోపాటు, ఏఎంటిజెడ్ భారతదేశ సాంకేతిక పరిజ్ఞాన రాజధానిగా పిలవబడుతుంది.
- ఎంఎంటి జెడ్ వద్ద, 13-15 డిసెంబరు వరకు వైద్య పరికరాల కొరకు 4వ డబ్ల్యుహెచ్ఓ గ్లోబల్ ఫోరంను విజయవంతంగా నిర్వహించడమైనది. 90 దేశాలకు పైగా, 1049కు మించి ప్రతినిధులు హాజరయ్యారు.

## II. మౌలిక సదుపాయాలు

### (i) మౌలిక సదుపాయాలపై వ్యయం :

ఏపిఎంఎస్ఐడిసి అమలు ఏజెన్సీగా ఉంది. ఇది ఆసుపత్రులకు మరమ్మతులు, పునరుద్ధరణలతో కలుపుకొని ఉప-కేంద్రం మొదలుకొని వైద్య కళాశాలల వరకు వైద్య భవనాలన్నింటి నిర్మాణాన్ని చేపడుతుంది. మంజూరు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. **నాబార్డు XX, XXI, XXIII:**
   - ఆసుపత్రులను పటిష్టపరచడం (స్థాయిని పెంచడం) నిర్మాణం కోసం అంచనా వేయబడిన 447.88 కోట్ల వ్యయంతో 94 పనులను మంజూరు చేయడమయింది.

2. **ఎన్.హెచ్.ఎం క్రింద ఎంసిహెచ్.లు :**
   - ఎన్.హెచ్.ఎం క్రింద రూ. 177.59 కోట్ల అంచనా వ్యయంతో 14 పనులను మంజూరు చేయడమయింది.
   - ఎన్.హెచ్.ఎం క్రింద రూ. 97.94 కోట్ల అంచనా వ్యయంతో పిహెచ్‌సిల కోసం 83 పనులను మంజూరు చేయడమయింది. పనులను పూర్తి చేయడమయింది.

3. **ఆధునీకరణ పనులు (డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ )**
   - బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాల మెరుగుదల కోసం రూ.142.02 కోట్ల అంచనా వ్యయంతో 221 పనులను మంజూరు చేయడమయింది.

4. డిఎంఇ ప్రణాళిక పనులు :

- నెల్లూరు, పద్మావతి మెడికల్ కాలేజి, తిరుపతిలోని రెండు వైద్య కళాశాలలతో కలుపుకొని బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రుల మెరుగుదల కోసం రూ.670.25 కోట్ల అంచనా వ్యయంతో 38 పనులను మంజూరు చేయడమయింది.

5. ఎన్ఏబిహెచ్

- 15 బోధనా ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల స్థాయి పెంపు కోసం రూ.167.70 కోట్లను మంజూరు చేయడమయింది. పనులను ప్రారంభించడమయింది.

III. గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి (టి.ఆర్.వై)

1. గిరిజన ప్రాంతాలలో 24 గంటలు ప్రాథమిక సంరక్షణ సేవలు :

గిరిజన ప్రాంతాలలో 153 పి.హెచ్.సిలను 24X7గా మార్చడమయింది. 84 మంది వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, 4వ తరగతి మరియు సహాయ సిబ్బందితో కలిపి 604 మంది అదనపు సిబ్బందిని సమకూర్చడమయింది. ఈ పి.హెచ్.సిలలో అందుబాటులో ఉన్న సంబంధిత ఔషధాలను 125 నుండి 160 వరకు పెంచడమయింది. అనేక ఖరీదైన డయాగ్నోస్టిక్ పరీక్షలను కూడా 7 నుండి 11 వరకు పెంచడమయింది.

2. చిన్నతరహా అనారోగ్య నవజాత శిశు సంరక్షణ యూనిట్లు (ఎస్.ఎన్.సి.యు)

అనారోగ్య నవజాత శిశువుకు సంరక్షణ అందించేందుకు ఐఎంఆర్ ను తగ్గించేందుకు ఐటిడిఏ ప్రాంతాలలోని 18 సి.హెచ్.సిలు మరియు 3 ఏహెచ్ లలో పిల్లల వైద్య నిపుణుడు

మరియు 5 గురు స్టాఫ్ నర్సులతో 5 పడకల ఎస్.ఎన్.సి.యులను ఏర్పాటు చేయడమయింది. నవజాత శిశు సంరక్షణ కోసం 28 కేటగిరీల సామాగ్రి మరియు అన్ని రకాల ఔషధాలు, వినియోగితాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఇ.హెచ్.ఆర్ నిర్వహణా, వాస్తవ సమయానికి సేవలను పొందడం జరిగింది. దీనితో గిరిజన ప్రాంతాలలోని అన్ని 26 ఏ.హెచ్ & సి.హెచ్.సి లు ఎస్.ఎన్.సి.యులను కలిగివున్నాయి.

## 3. ముఖ్యమంత్రి గిరి ఆరోగ్య కేంద్రాలు (ఇ-ఉపకేంద్రం)

సుదూర ప్రదేశాలలో మరియు రహదారి పాయింట్ల నుండి 6-9 కి.మీ.ల (ఐటిడిఏ పాడేరులో 20, ఐటిడిఏ రంపచోడవరంలో 10, ఐటిడిఏ పార్వతీపురంలో 10 చొప్పున) దూరంలో ఉన్న 40 ఉప-కేంద్రాలను టెలీ మెడిసిన్ విధానంతో వైద్య అధికారి సేవలు మరియు ఎఎన్ఎం సహాయంతో ఔషధాలను ఇచ్చేందుకు ఔషధాల విక్రయ యంత్రాలను ఏర్పాటుతో ఈ-ఉప కేంద్రాలుగా మార్చడమయింది.

## 4. ఫీడర్ అంబులెన్సులు

108 అంబులెన్సుల వద్దకు సుదూర మరియు చేరుకోవడానికి వీలుకాని ఐటిడిఏ ప్రాంతాలలోని రోగులను చేర్చడానికి ఫీడర్ అంబులెన్సు సర్వీసులను ప్రారంభించడమయింది. రోగులను 108 అంబులెన్సులలోకి తరలించడంలో చేరుకొనే సమయాన్ని తగ్గించడం, ప్రమాద స్థితిలో ఉన్న రోగులను, గర్భిణీ మహిళల జీవితాలను కాపాడడం ఈ ఫీడర్ అంబులెన్సుల ఉద్దేశం. రోగుల ప్రాణాన్ని కాపాడేందుకు కీలక సమయాన్ని ఉపయోగించుకోవడానికి అత్యవసర ఆరోగ్య నిర్వాహణ మెళకువలలో పైలట్ కు శిక్షణ ఇవ్వడమయింది. ఐటిడిఏ ప్రాంతాలలో తిరిగే 43 అంబులెన్సుల (108) కు అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ లోని 7 ఐటిడిఏ ప్రాంతాలలో మొత్తం 122 వాహనాలు ఉన్నాయి. ఈ ఫీడర్

అంబులెన్సులలో ప్రాణాధార ఔషధాలు, సేవల వివరాలు మరియు సర్జికల్ వినియోగ పరికరాలు ఉంటాయి. వాహనాల కదలికల పర్యవేక్షణను సకాలంలో చేయడమవుతుంది.

**పురోగతి :**

- **108** బైకు సర్వీసులను వినియోగిస్తూ **20,241** కేసులను తరలించడమయింది. **108** బైకుల ద్వారా మొత్తం **2,02,143** కి.మీ.లు ప్రయాణించడమయింది. ఫీడర్ అంబులెన్సు ద్వారా తరలించిన కేసులలో **24** శాతం గర్భిణీలకు సంబంధించినవే.

## IV. మెరుగైన మాతృసంబంధ సంరక్షణ

### 1. జిల్లా ఆసుపత్రిని పటిష్టపరచడం మరియు ప్రసవ సంబంధ ఐసియులు

సామాగ్రి మరియు సిబ్బందితోపాటు సర్వహంగులతో కూడిన **20** పడకల హైబ్రిడ్ ఐసియు/హెచ్.డి.యులను ఏడు జిల్లాల ఆసుపత్రులకు సమకూర్చడమవుతున్నది. త్వరలో **6** హైలోడ్ ప్రసూతి కేంద్రాలలో ప్రసూతి సంబంధ ఐసియు/ హెచ్.డి.యు ను ఏర్పాటు చేయడమవుతుంది. ఆదోనికి **50** పడకల ఎంసిహెచ్ కేంద్రం మంజూరైంది. నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుంది. ఉన్నత స్థాయి ప్రసూతి సంబంధ సామాగ్రితో కందుకూరు, కదిరి మరియు వినుకొండ లో మరో మూడు ఆసుపత్రులను ఏర్పాటు చేయడమవుతున్నది. సి.హెచ్.సిలలో **145** ప్రసూతి గదులను అదనపు సామాగ్రిని సమకూర్చుతూ పటిష్టపరచడమవుతున్నది.

## 2. గైనిక్ యూనిట్లు

బోధనా కళాశాలలలో గైనిక్ యూనిట్లను ఏర్పాటు చేయడమయింది. వైద్య విద్యలో ఒక మైలు రాయిగా అంటే, 19 మంది ప్రొఫెసర్లు, 19 మంది అసోసియేట్ ప్రొఫెసర్లు మరియు 38 మంది అసిస్టెంటు ప్రొఫెసర్లతో 7 కళాశాలల్లో 570 పడకలతో 19 ఓబిసి యూనిట్లను మంజూరు చేయడమయింది.

## V. సార్వత్రిక ఆరోగ్య వర్తింపు

## 1. ఎన్.టి.ఆర్. వైద్య సేవ : -

డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవ క్రింద మెరుగైన, పటిష్టవంతమయిన సేవలను సమకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 455 జాబితాపర్చబడిన ఆసుపత్రులలో దారిద్ర్యరేఖకు దిగువనగల పేద ప్రజలకు 1044 (873 సర్జికల్ మరియు 171 వైద్య) ప్రొసీజర్లను అమలు చేస్తున్నది. ట్రస్టు క్రింద 2018 నాటికి 5330 కోట్ల వ్యయంతో 1200706 మంది రోగులు లబ్ధిపొందారు.

## 2. ఆరోగ్య రక్ష : -

ఆంధ్రప్రదేశ్ లో సార్వత్రిక ఆరోగ్య వర్తింపును పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిఎల్ కుటుంబాలన్నింటి కోసం **"ఆరోగ్య రక్ష"** పథకాన్ని ప్రారంభించింది. ప్రీమియం ఒక్కొక్కరికి నెలకు రూ.100/-లుగా ఉంటుంది. కుటుంబంలోని సభ్యులందరూ నమోదు చేసుకోవలసి ఉంది. 1044 ప్రొసీజర్ల కోసం 900 ప్రభుత్వ, కార్పొరేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా ఏడాదికి ఒక్కో వ్యక్తికి రూ.2.00 లక్షలు అర్హతగా ఉంటుంది. రూ.38.49 కోట్లతో ఈ సేవలను 15197 మంది ఉపయోగించుకున్నారు.

### 3. ఉద్యోగుల ఆరోగ్య పథకం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛనుదారులకు, వారి మీద ఆధారపడిన వారికి ఆరోగ్య కవరేజిని సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఆరోగ్య పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వ మరియు ఉద్యోగులు లేదా పింఛనుదారుల మధ్య ప్రీమియం వాటా విరాళం 50 : 50 గా ఉంది. 1885 ప్రొసీజర్లకు ప్రభుత్వ మరియు కార్పొరేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా ఉద్యోగి లేదా పింఛనుదారు కోసం రూ.2.00 లక్షల ఆర్థిక కవరేజికి హక్కు కలిగి ఉంటుంది. 2018 తేదీవరకు 860 కోట్ల వ్యయంతో ఈ పథకం క్రింద లబ్ధిపొందిన మొత్తం రోగుల సంఖ్య 2,80,207గా ఉంది.

### 4. వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకం

ఐ&పిఆర్ శాఖ గుర్తింపు పొందిన జర్నలిస్టులకు ఆరోగ్య కవరేజిని వర్తింప చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్య పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం మరియు జర్నలిస్టుల మధ్య ప్రీమియం వాటా విరాళం 50 : 50 గా ఉంది. 1885 ప్రొసీజర్లకు ప్రభుత్వ మరియు కార్పొరేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా లబ్ధిదారుల కోసం రూ.2.00 లక్షల ఆర్థిక కవరేజికి హక్కు కలిగి ఉంటుంది. 2018 నాటికి 2.70 కోట్ల వ్యయంతో ఈ పథకం క్రింద లబ్ధిపొందిన మొత్తం రోగుల సంఖ్య 7601 గా ఉంది.

### 5. అమరావతి నివాసితుల ఆరోగ్య పథకం

08-12-2014 నాటికి అమరావతి రాజధాని నగర ప్రాంతంలో నివశిస్తున్న వారికి అందులో పేర్కొన్న విధంగా కొన్ని షరతులకు లోబడి ఉచిత వైద్య సౌకర్యాలను సమకూర్చడమవుతుంది. ఈ పథకాన్ని డా.ఎన్‌టిఆర్ సేవా ట్రస్టు ద్వారా అమలు చేయడమవుతుంది. ఈ ట్రస్టు డా.ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకంలోని మార్గదర్శకాల ఆధారంగా

37,569 కుటుంబాలను వర్తింపు చేస్తూ సిఆర్‌డిఏ పరిధిలో నివసిస్తున్న వారికి ఈ పథకం క్రింద సేవలను అందిస్తున్నది.

## 6. ఎన్.టి.ఆర్. కేన్సర్ కేర్ ట్రస్టు : -

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరులకు సమగ్రమయిన, భరించదగు కేన్సర్ సంరక్షణను సమకూర్చడానికై డాక్టర్ నందమూరి తారక రామారావు కేన్సర్ కేర్ ట్రస్టు (ఎన్.టి.ఆర్ సిసిటి) ను స్థాపించడమయింది.

## 7. క్లినికల్ ఆడిట్ : -

ఆరోగ్య సంరక్షణ సర్వీసులలో నాణ్యత ఉండేలా చూసి, పారదర్శకతను తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృతీయ పక్ష ఏజెన్సీ ద్వారా క్లినికల్ ఆడిట్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జాబితాపర్చిన రెండింటిలో క్లెయింలను చెల్లించిన కేసులు 2 శాతాన్ని ఆడిట్ చేయడమవుతున్నది.

## VI. అవుట్ ఆఫ్ ప్యాకెట్ వ్యయం :

ఆరోగ్యంపై అవుట్ ఆఫ్ ప్యాకెట్ వ్యయాన్ని ఆరోగ్య సంరక్షణను కోరుతూ సేవా కేంద్రం వద్ద వినియోగదారుచే చేసిన చెల్లింపుగా నిర్వచించడమయింది. సార్వత్రిక ఆరోగ్య వర్తింపుగా అంటే, భరించదగు, అందుబాటులో గల న్యాయోచిత, ఆరోగ్య సంరక్షణకు గల కొలమానాలలో ఇది ఒకటి. దీర్ఘకాలిక అస్వస్థతపై ప్రత్యేక దృష్టితో అస్వస్థత లేదా వ్యాధిపై అయిన వ్యయం; ప్రభుత్వ లేదా ప్రైవేటు ప్రొవైడర్ తరహాలో తీసుకున్న చికిత్స (అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్, డెలివరీ) : సర్వీసు ఫీజు / కన్సల్టేషన్ ఫీజు, మందులు, పరీక్షలు,

రవాణా, వసతి, అటెండెంట్ మొదలగువాటి బట్వాడాకు ఖర్చు పెట్టిన వ్యయం వంటి వివరాలను సేకరించడానికి నిర్దిష్టంగా సర్వేను రూపొందించడమయింది.

- ✓ 2015లో బేస్ లైన్ సర్వేను నిర్వహించడమయింది. ఆరోగ్య రంగంలో వివిధ ఇంటర్ వెన్షన్లను 2016, జనవరిలో ప్రారంభించడమయింది. చివరన మార్పును పరిశీలించడానికి 2017, ఆగస్టులో అంటే ఇంటర్ వెన్షన్ల 20 నెలల తరువాత సర్వేను నిర్వహించడమయింది.
- ✓ సర్వేను 13 జిల్లాలలో ఎంపిక చేసిన 26 గ్రామాలు, 14 పట్టణ ప్రాంతాలలో నిర్వహించడమయింది.

| వరుస సంఖ్య | మొత్తం అవుట్ ఆఫ్ పాకెట్ వ్యయం తలసరి ఒక్కింటికి ఓఓపిఇ | 2015 (రూ.) | 2017 (రూ.) | మార్పు (2015 నుండి 2017) | 2018 (రూ) | మార్పు (2017 నుండి 2018) | మార్పు (2015 నుండి 2018) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆరోగ్య సంరక్షణపై తలసరి ఒక్కింటికి ఓఓపిఇ | 5770 | 1205 | -79% | 587.31 | -51% | -90% |
| 2 | ఆరోగ్య సంరక్షణ – వైద్య తలసరి ఒక్కింటికి ఓఓపిఇ | 5062 | 1104 | -78% | 336.56 | -70% | -93% |
| 3 | లేబరేటరీపై తలసరి ఒక్కింటికి ఓఓపిఇ | 860.54 | 388 | -55% | 80.12 | -79% | -91% |
| 4 | ఔషధాలు, వినిమయ వస్తువులపై తలసరి ఒక్కింటికి ఓఓపిఇ | 2531 | 486 | -81% | 135.07 | -72% | -95% |

**ప్రధాన సూచికల నుండి కీలక పరిశీలనలు :**

- ✓ ఆరోగ్య సంరక్షణపై తలసరి ఒక్కింటికి ఓఓపిఇ 79 శాతం మేరకు, అంటే; 5,770ల (2015) నుండి 1,205 (2017) లకు తగ్గింది.
- ✓ లేబొరేటరీ టెస్టులపై ఓఓపిఇ ప్రభుత్వ సదుపాయాలలో 81.25 శాతం మేరకు (2015లో 861 నుండి 2017లో 388) మరియు ప్రైవేటు సదుపాయాలలో (2015లో 820 నుండి 2017లో 381కు) 53.5 శాతం మేరకు తగ్గింది.
- ✓ సి-సెక్షన్ డెలివరీల కోసం సగటు ఓఓపిఇ ప్రభుత్వ సదుపాయాలలో (2015లో 1451 నుండి 2017లో 646కు) 55.4 శాతం మేరకు మరియు ప్రైవేటు సదుపాయాలలో 32.3 శాతం మేరకు (2015లో 37,494 నుండి 2017లో 25,386కు) తగ్గింది.

**VII. ఆరోగ్యం కోసం బడ్జెట్ కేటాయింపు :**

1. 2014-15 ఆర్థిక సంవత్సరం కోసం ఆరోగ్య శాఖ బడ్జెట్ రూ.4,387.94 కోట్లు. ఇది దాదాపుగా రూ. 8463.51 కోట్లతో రెట్టింపు అయింది. (93 శాతం మేరకు పెరిగింది)

**VIII. కమ్యూనికబుల్ మరియు నాన్-కమ్యూనికబుల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ :**

**1. నాన్-కమ్యూనికబుల్ వ్యాధి నిర్వహణ :**

**మాస్టర్ హెల్త్ చెక్-అప్ : -**

7 నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులు అంటే, నోటి క్యాన్సర్, సర్వేకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, డయాబెటిక్స్, హైపర్ టెన్షన్, విజన్, హార్మోన్ల డిజార్డర్ వంటి

వాటిని ముందుగా గుర్తించడం కోసం 30 సంవత్సరాల పైబడిన పురుషులు, స్త్రీలను పరీక్షించడానికి ఎం.హెచ్.సి. కార్యక్రమాన్ని ఉద్దేశించడమయింది. పై ఎన్.సి.డి.లను పరీక్షించడానికి 12,000 ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడమయింది. ఏదేని అనుమానిత కేసును పరీక్ష, చికిత్స కోసం గుర్తించిన 57 రిఫరల్ ఆసుపత్రులకు నిర్దేశించడమవుతుంది.

**పురోగతి :**

- ✓ ఇప్పటి వరకు 19,93,727 మందిని స్క్రీన్ చేయడమయింది. స్క్రీన్ చేసిన పురుషులు, మహిళందరికి ఆరోగ్య కార్డులను సమకూర్చడమయింది.
- ✓ వ్యాధి నిర్ధారించి, చికిత్స కోసం 57 గుర్తించిన రిఫరల్ ఆసుపత్రులకు 59,019 మందిని రిఫర్ చేయడమయింది.
- విధాన మరియు పరిపాలన కార్యక్రమాల కోసం పైన సూచించిన అధిక ప్రాబల్యత వ్యాధులు ఉన్న జిల్లాలు, మండలాలు మరియు గ్రామాలను గుర్తించడమయింది. అంటే అధిక మధుమేహ ప్రాబల్యతగల 57 అగ్ర మండలాల్లో బ్రౌన్ రైస్ ను ప్రవేశపెట్టడం జరిగింది.

## 2. కమ్యూనికబుల్ వ్యాధి నిర్వహణ

### 1. మలేరియా కోసం :

ఎ) 2017 లో జనవరి నుండి డిసెంబరు కాలానికి (17 డిసెంబరు వరకు) గాను, రాష్ట్రంలో 16,147 మలేరియా కేసులను నమోదు చేయడమయింది. 2018 లోనూ, అదే కాలానికి గాను 5,629 మలేరియా కేసులను నమోదు చేయడమయింది. అదే కాలానికి 2017 లో నమోదైన కేసుల కన్నా 65 శాతం తక్కువగా 2018లో నమోదు అయింది.

**2.** డెంగ్యూ కోసం

ఎ) **2017** లో జనవరి నుండి డిసెంబరు కాలానికి (**17** డిసెంబరు వరకు) గాను, రాష్ట్రంలో మొత్తం **4665** డెంగ్యూ కేసులును నమోదయ్యాయి. **2018** లో, అదే కాలానికి గాను మొత్తం **3895** డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అదే కాలానికి **2017** లో నమోదైన కేసుల కంటే **2018**లో **16.5** శాతం తక్కువగా నమోదయ్యాయి.

అన్ని జిల్లాలు అన్ని ఐటిడిఎ ప్రాంతాలు మరియు హై రిస్క్ ప్లెయిన్ ప్రాంతాలలో **25.02** లక్షల దీర్ఘకాలిక మన్నిక గల సూక్ష్మ కీటకాల వలలను పంపిణీ చేయడమయింది. ఆశా స్థాయి వరకు అందుబాటులోని మలేరియా కొరకు స్క్రీనింగ్ పరీక్షలు. అన్ని పిహెచ్ సిల వద్ద డెంగ్యూ కొరకు స్క్రీనింగ్. అన్ని జిల్లా ఆసుపత్రులు మరియు బోధనా ఆసుపత్రులలో సూచించిన అన్ని సానుకూల కేసులను మాక్ ఎల్లిసా పరీక్షతో నిర్ధారణ చేయడం. అన్ని జిల్లాలలోని **18** కేంద్రాలలో హెచ్**1**ఎన్**1** పరీక్ష సౌకర్యం ఇప్పుడు లభ్యంగా ఉంది.

## IX. ఆరోగ్య విద్య

### 1. హెల్త్ బులిటిన్

**2018**, మార్చి **4** న రాష్ట్ర, జిల్లా మరియు గ్రామ స్థాయి ఆరోగ్య బులిటన్ లను ప్రారంభించడం జరిగింది. ఆ ప్రాంతంలో ప్రభలంగా ఉన్న ప్రధాన ఆరోగ్య సమస్యల గురించి, మరియు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడానికి వారికి సహాయపడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలను చైతన్యపరచడమే ఈ బులిటన్ ముఖ్య ఉద్దేశ్యం. ఉచితంగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో వారు వినియోగించుకోగల ఆరోగ్య కార్యక్రమాలు,

సేవలు గురించి, ప్రజలల్లో అవగాహనను కల్పించడం కూడా ఈ బులిటన్ ఉద్దేశ్యం. కాలానుగుణం వ్యాధుల నివారణను కట్టుదిట్టం చేసే హెల్త్ టిప్స్ ను కమ్యూనికేట్ చేయటానికి కూడా దీనిని వినియోగించడమయింది. ఈ ఆరోగ్య బులిటెన్ ల తదనంతర ఎడిషన్స్ లను ప్రతి నెల 7వ తేదీన ప్రారంభించడమవుతుంది.

## 2. స్వాస్థ్య విద్యా వాహిని :

24-12-2016 న ప్రభుత్వం స్వాస్థ్య విద్యా వాహిని అనే ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో ప్రతి గ్రామానికి ఇద్దరు విద్యార్థుల బృందాన్ని కేటాయించడమయింది. గ్రామ ఆరోగ్య స్థాయి నివేదికను రూపొందించడానికి పంచాయతీరాజ్, అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలతో సహా వివిధ శాఖల సహకారంతో ఈ బృందం పనిచేస్తుంది.

**పురోగతి :-**

ఈ కార్యక్రమమం ప్రారంభించినప్పటి నుండి -

- 119 కళాశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయి.
- ఈ కార్యక్రమం కోసం మొత్తం 11,721 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు.
- ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 13,903 గ్రామాలను వర్తింప చేయడమయింది.

“వాష్” పై దాదాపు 80 శాతం మంది ప్రజలు మంచి పరిజ్ఞానం కలిగివున్నారని పశ్చిమ గోదావరి సర్వే ఫలితాలు తెలియజేస్తున్నాయి. కాగా, 70 శాతం జనాభా దానిని ఆచరిస్తూ, అవగాహన కలిగివున్నారు.

## X. వైద్య విద్య

**11** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో **1750** యుజి సీట్లు, **18** ప్రైవేటు వైద్య కళాశాల్లో **2050** యు.జి సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ దంత కళాశాలల్లో **140** బిడిఎస్ సీట్లు, ప్రైవేటు దంత కళాశాలల్లో **1300** సీట్లు ఉన్నాయి. గత సంవత్సరంలో పిజిలో తీసుకున్నవారి సంఖ్య **138**కి పెరిగింది. ఇప్పుడు ప్రభుత్వం తరపున పిజి సీట్ల సంఖ్య **831**, ప్రైవేటు తరపున **894** సీట్లు ఉన్నాయి. పై దానికి అదనంగా, **62** సూపర్ స్పెషాలిటీ సీట్లు కూడా లభ్యంగా ఉన్నాయి.

సత్వరమే ఎఐఐఎంఎస్ ను నిర్వహణలోకి తీసుకురావడం కోసం **50** ఎంబిబిఎస్ సీట్లతో ప్రారంభించడానికి సిద్ధార్థ వైద్య కళాశాలలో ఒక తాత్కాలిక క్యాంపస్ ను ఏర్పాటు చేయడమయింది. మౌలిక సదుపాయాలను వీలుకల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **6** కోట్లను మంజూరు చేసింది. **30-8-2018** నుండి తరగతులు ప్రారంభమయ్యాయి.

### ఎ. ఎండి / ఎంఎస్ పోస్టు గ్రాడ్యుయేట్ల కోసం శిక్షణ / అబ్జర్వషిప్ ప్రోగ్రాం

కార్డియాలజీ, సిటివిఎస్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ, ఆఫ్తాల్మజీ, ఆర్థోపెడిక్స్, అనస్థీషియా, రేడియాలజీ, పాథాలజీ వంటి **9** విభాగాలలో రోటేషను ప్రాతిపదికపై సూపర్ స్పెషాలిటీ బ్రాంచీలలో స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమం (అబ్జర్వషిప్) కోసం ప్రభుత్వ కళాశాలల నుండి ఎండి / ఎంఎస్ పోస్టు గ్రాడ్యుయేట్లను పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ కు పంపడానికి ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ఒక ఎంఓయును కుదుర్చుకుంది.

**బి. డిఎన్‌బి**

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ డిఎన్ బి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇవి 3 జిల్లా ఆసుపత్రులు అంటే, విజయనగరం, డిహెచ్ ఏలూరు, డిహెచ్ నంద్యాలలో నిర్వహించడమయింది. వివిధ స్పెషాలిటీలలో 50 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు శిక్షణ పొందుతున్నారు.

**సి. విశాఖ వైద్య శాస్త్రాల సంస్థ (విమ్స్)**

874 పోస్టుల మంజూరుతో వైద్య సర్వీసులు మరియు వైద్య విద్య 400-పడకల ప్రధాన సంస్థగా విశాఖ వైద్య శాస్త్రాల సంస్థ (విమ్స్) స్థాపన కొరకు 30-11-2018 తేదీగల హెచ్ఎం & ఎఫ్‌డబ్ల్యు (సి2) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 224ను జారీ చేయడం జరిగింది.

**ఆయుష్**

729 డిస్పెన్సరీలు మరియు 4 బోధనా ఆసుపత్రుల ద్వారా ఆయుష్ శాఖ తన సర్వీసులను అందిస్తోంది. 14 మంది ప్రత్యేక వైద్యులు, పాఠశాల ఆరోగ్య కార్యక్రమానికి, 13 మంది యోగా శిక్షకులు, 1 పర్యవేక్షకుడు మరియు 6 గురు పనివారలతో డా.ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల విజయవాడ వద్ద ఒక మినీ ఫార్మసీ నెలకొల్పబడింది. “ఆయుష్ విజ్ఞాన్”ను శాఖ కూడా ప్రచురిస్తుంది.

**నాలెడ్జి కమాండ్ సెంటర్ (కెసిసి)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖకు కెసిసి ఒక డేటా విశ్లేషణ విభాగంగా ఉంది. ఇది క్రింది వాటికి ప్రత్యేకించబడింది. అవి

- సిడి మరియు కాలానుగుణ వ్యాధుల పర్యవేక్షణ.
- గ్రామ స్థాయి వరకు ప్రధాన ఎన్‌సిడి సంభావ్యతను గుర్తించడం.
- సిడిలు మరియు ఎన్‌సిడిల ముందస్తు విశ్లేషణ.
- హెల్త్ కేర్ డెలివరీలో ఖాళీలను గుర్తించడానికి పిపిపి కార్యక్రమాల అంచనా.
- జిల్లా పరిపాలనా స్థాయిలో జోక్యం అవసరమైన కెపిఐలను గుర్తించడం.
- ఇచ్చిన కాలంలో ప్రైవేట్ హెల్త్ ప్రొవైడర్ల పనితీరును ట్రాక్ చేయడం.
- **100** కెపిఐల ఆధారంగా రాష్ట్ర ఆరోగ్య సూచికలను అంచనా వేయడం.
- జిల్లాల కొరకు మెరుగుదలకు దిగువ స్థాయిలో ప్రదర్శన ఇవ్వడం.
- ఎంఎంఆర్ మరియు ఐఎంఆర్ ను తగ్గించేందుకు హాట్ స్పాట్ యొక్క వివరణాత్మక విశ్లేషణ.

## XI. చక్కటి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను సమకూర్చడానికి అవగాహనా ఒప్పందం

1) ఆంధ్రప్రదేశ్ లో సికెడిఆఫ్ అండర్ మైనడ్ ఎథియాలజీ (సికెడియు) నివారణ విధానంను అధ్యయనం చేసి, పరీక్ష, నిర్వహణలోకి తీసుకొనిరావడానికి విశాఖపట్నలోని విమ్స్ వద్ద న్యూఢిల్లీలోని జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ తో ఉద్దానం కిడ్నీ పరిశోధన సెంటరును నెలకొల్పడమయింది.
2) ఆంధ్రప్రదేశ్ అమలుపరచిన వివిధ పిపిపిల సర్వీసు ప్రొవైడర్లలో పనిచేస్తున్న టెక్నీషియన్లు, పారా మెడికల్స్ కోసం ఆన్ లైన్ పరీక్షను నిర్వహించడం ద్వారా శిక్షణను ఇచ్చి, ధృవీకరణ ఇవ్వడానికి ఆరోగ్య రంగం నైపుణ్య కౌన్సిలు.
3) బిఇఆర్ ఎక్విప్‌మెంట్ ఖరారు కోసం బయో-మెట్రిక్ ఎక్విప్‌మెంట్ కోసం సిఎస్ఐఓ పార్ట్‌నర్‌షిప్.

## XII. అమలులో ఉన్న విశిష్ట కేంద్రాలు

1) 120 కోట్లతో కర్నూలు వద్ద రాష్ట్ర కేన్సర్ సెంటర్ ను మంజూరు చేయడమయింది.

2) మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం విశాఖపట్నం విశిష్ట కేంద్రాన్ని మంజూరు చేయడమయింది.

3) ఎంహెచ్ఎఫ్ డబ్ల్యు ఎన్ఎసిఓ విజయవాడలోని సిద్ధార్థ కళాశాల వద్ద విశిష్ట కేంద్రాన్ని స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆమోదాన్ని ఇచ్చింది. దీనిని 2108, డిసెంబరు 1 నుండి నిర్వహణలోకి తీసుకురావడమయింది. 3వ లైన్ ఎఆర్టి పై 20 పిఎల్హెచ్ఐవిలను ప్రారంభించడం జరిగింది. సంవత్సరంలో 2000 పిఎల్హెచ్ఐవిలను 3వ లైన్ ఎఆర్టి సర్వీసులను సమకూర్చుతుందని ఆశించడమయింది.

## XIII. విశిష్ట సంస్థలతో నాలెడ్జ్ పార్ట్నర్షిప్

కార్యక్రమాలను నాణ్యతలో అమలుపర్చేలా చూడాలనే ఉద్దేశంతో వివిధ పిపిపి కార్యక్రమాల పనితీరును బలోపేతం చేయడానికి వీలుగా వివిధ నాలెడ్జ్ పార్టనర్లతో ఎంఓయులను కుదుర్చుకుంది. ఈ సంస్థలు కార్యక్రమం మదింపును స్వతంత్రంగా నిర్వహించి కార్యక్రమాల నాణ్యతను మరియు సమర్థతను పెంచడానికి అవసరమయిన చర్యలను సూచిస్తుంది.

| వరుస సంఖ్య | కార్యక్రమం | నాలెడ్జ్ పార్టనర్ |
|---|---|---|
| 1 | బయో మెడికల్ ఎక్యూప్‌మెంట్ మేయింట్‌నెన్స్ | సిఎస్ఐఆర్ –సిఎస్ఐఓ, కేంద్ర ప్రభుత్వం |
| 2 | హాస్పటల్ శానిటేషన్, రొడెంట్ & పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ సర్వీసెస్ | సులభ్ అకాడమీ (ఐఎఇఎస్‌పిహెచ్) |
| 3 | ఎలక్ట్రానిక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ | పిజిఐఎంఇఆర్, చంఢీఘర్ |
| 4 | ఎన్.టి.ఆర్ వైద్య సేవ, ఇహెచ్ఎస్ & ఆరోగ్య రక్ష | ఎసిఇ హెల్త్ |
| 5 | ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష | డబ్ల్యుహెచ్ఓ |
| 6 | చంద్రన్న సంచార చికిత్స | సెంటర్ ఫర్ పబ్లిక్ హెల్త్, టాటా ట్రస్ట్ |
| 7 | మెటర్నల్, చైల్డ్ హెల్త్ & కాంప్రిహెన్సివ్ హెల్త్ ఇండెక్స్ | టిఇఆర్ఐ |
| 8 | ఉచిత డయాలసీస్ | జార్జ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ హెల్త్, న్యూఢిల్లీ |
| 9 | 108 సర్వీసులు | పిజిఐఎంఇఆర్, చంఢీఘర్ |
| 10 | తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ | పిజిఐఎంఇఆర్, చంఢీఘర్ |
| 11 | టెలీ రేడియోలజీ | పిజిఐఎంఇఆర్, చంఢీఘర్ |

## XIV. మానవ వనరులు

గత 3 సంవత్సరాలలో మొత్తం 5523 మంది వైద్య, పారామెడికల్ మరియు 4వ తరగతి సిబ్బందిని రెగ్యూలర్/కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికపై నియమించడమయింది. అంతేగాక, ఏపిపిఎస్‌సి ద్వారా 205 సిఎఎస్ స్పెషలిస్టులను నియమించడానికి అనుమతినిచ్చింది. ఏపివివిపి క్రింది 155 సిఎఎస్ మరియు 35 డిఎఎస్ లు మరియు పబ్లిక్ హెల్త్ మరియు డిఎంఇ క్రింద 1171 సిఎఎస్ లు ఉన్నారు.

మెడికల్, పారామెడికల్ మరియు నాన్ మెడికల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను జీతాలను పెంచడమయింది. పనితీరు ఆధారంగా నెలకు రూ. 3000/- చొప్పున గౌరవ వేతనాన్ని నిర్ధారించి, పనితీరు ఆధారంగా నెలకు రూ. 3000/- పరిమితికి నెలకు మొత్తం రూ. 5,600/-లకు గరిష్టంగా నెలకు రూ.8,000/-ల వరకు ఆశా వర్కర్ల గౌరవ వేతానాన్ని పెంచడమయింది.

## XV. ప్రపంచ బ్యాంకు సహాయం పొందిన ప్రాజెక్టులు

ఎ) **ఇ-ఉపకేంద్రం :** టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఉపకేంద్రాల ముంగిలిలో టెలి మెడిసిన్ ద్వారా వైద్యాధికారిచే హామీ ఇచ్చిన గుణాత్మక ఆరోగ్య సంరక్షణ సర్వీసులను అందించడం.

ఇ-ఉపకేంద్రంలోప్రధాన అంశాలు :- 1) మల్టీ-పారా మోనిటర్ మెషిన్ (7 టెస్టులు), 2) డ్రగ్ వెండింగ్ మిషన్ (40 ఔషధాలను ఇచ్చే సామర్థ్యం), 3) డెస్క్ టాప్ విత్ టెలీ కాన్ఫరెన్స్ ఎక్విప్ మెంట్, 4) ఇంటర్ నెట్ కనెక్టివిటీ, 5) హబ్ విత్ డాక్టర్స్ (జోన్ వారీగా), 6) అవసరమయిన చోట ఉపకేంద్రాలకు రీఫర్బిష్మెంట్ (చిన్నతరహా సివిలు పనులు, మరమ్మతులు, పెయింటింగ్) నీటి సరఫరాతో మరుగుదొడ్ల కల్పన, చేరి వుంటాయి.

## XVI. అవార్డులు (నాణ్యత సర్వీసులకు గుర్తింపు)

వివిధ కేటగిరీలలో శాఖ తన విశిష్ట పనితీరుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అవార్డులను పొందింది.

| వరుస సంఖ్య | అవార్డు పేరు | అవార్డు ఇవ్వబడిన వ్యక్తి /సంస్థ పేరు | అవార్డు ఇచ్చిన ఏజెన్సీ | అవార్డు వచ్చిన తేదీ | ఏ విషయంలో ప్రావీణ్యత కోసం అవార్డు ఇవ్వబడింది |
|---|---|---|---|---|---|
| 1 | ఇన్నోవెటివ్ మెడ్ టెక్ జోన్ అవార్డు -2017 (ఇంటర్నేషనల్ లిస్టింగ్) | ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్ | వరల్డ్ హెల్త్ & వెల్ నెస్ కాంగ్రెస్ & అవార్డ్స్ | 2017, ఫిబ్రవరి 14 | వైద్య పరికరాలపై 90 శాతం దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలో ప్రత్యేకించి పారిశ్రామిక అవసరాలను తీర్చడానికి అత్యంత వినూత్న వైద్య టెక్నాలజీ ఎకో సిస్టంను ఇన్నోవేటివ్ మెడిటెక్ జోన్ అవార్డు |
| 2 | స్కోచ్ ప్లాటినం అవార్డు | వైద్య ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017, మార్చి | ఆరోగ్యంలో మొదటి అత్యుత్తమ ప్రదర్శన రాష్ట్రం |
| 3 | స్కోచ్ ప్లాటినం అవార్డు | స్వచ్ఛ్ వైద్య వాహిని | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017 | గ్రామీణ ప్రాంతాలలో వైద్య విద్యార్థులచే ఆరోగ్య విద్య సమకూర్చడం |
| 4 | స్కోచ్ ప్లాటినం అవార్డు | ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017 | ఆన్ లైన్ ద్వారా ఔషధాల పంపిణీని చక్కగా ట్రాక్ చేయడం. |
| 5 | స్కోచ్ ప్లాటినం అవార్డు | బయో మెడికల్ ఎక్యూప్‌మెంట్ మెయింట్‌నెన్స్ | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017 | ప్రజా ఆరోగ్య సదుపాయాలలో పరికరాలను చక్కగా నిర్వహించడం |
| 6 | స్కోచ్ ప్లాటినం అవార్డు | ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017 | పట్టణ ప్రాంతాలలో వినూత్న ఆరోగ్య సదుపాయాల లభ్యత |
| 7 | స్కోచ్ ప్లాటినం అవార్డు | ఎన్.టి.ఆర్ వైద్య పరీక్ష ఫ్రీ డయాగ్నొసిస్ | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | 2017 | ఆంధ్రప్రదేశ్ జనాభాకు ఉచిత లేబరేటరీ సర్వీసులను ఉచితంగా సమకూర్చడం. |
| 8 | లీడర్ షిప్ అవార్డు – హెల్త్ కేర్ సమ్మిట్ | వైద్య ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ | హెల్త్ కేర్ సమ్మిట్ | జూన్, 2017 | ఆరోగ్యంలో మొత్తంమీద పనితీరు, చొరవలు, వినూత్నతలు. |
| 9 | ఎఫ్ఐసిసిఐ క్రింద 2017, ఎఫ్ఐసిసిఐ అవార్డు | పేషెంట్ సెంట్రీసిటి (పబ్లిక్ హాస్పటల్స్) | ఎఫ్ఐసిసిఐ | జూన్, 2017 | ఆసుపత్రులలో పరిశుభ్రతను సమకూర్చడంలో ఉత్తమ రాష్ట్రం |
| 10 | పెద్ద రాష్ట్రాలలో ఐపిడి సర్వీసుల కోసం | ఐపిడి సర్వీసెస్ | నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ | జూన్, 2017 | పెద్ద రాష్ట్రాలలో ఐపిడి సర్వీసుల కోసం మొదటి బహుమతి |

| వరుస సంఖ్య | అవార్డు పేరు | అవార్డు ఇవ్వబడిన వ్యక్తి /సంస్థ పేరు | అవార్డు ఇచ్చిన ఏజెన్సీ | అవార్డు వచ్చిన తేదీ | ఏ విషయంలో ప్రావీణ్యత కోసం అవార్డు ఇవ్వబడింది |
|---|---|---|---|---|---|
| | మొదటి బహుమతి, నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | | అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | | |
| 11 | టిబి రీచ్-వేవ్ 4 ప్రాజెక్టు కోసం బెస్ట్ అవార్డు నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | టిబి రిసెర్చ్ వేవ్ 4 ప్రాజెక్టు | నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | జూన్, 2017 | ఆంధ్రప్రదేశ్ లో టిబి నిర్మూలన |
| 12 | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భరించదగు లభ్యతను మెరుగుపరచడంలో వినూత్నత కోసం అవార్డు ఇవ్వడమయింది. ఎక్స్ ప్రెస్ పబ్లిక్ హెల్త్ అవార్డులు | రాష్ట్ర ప్రభుత్వం ద్వారా భరించదగు లభ్యతను మెరుగుపరచడంలో వినూత్నత | ఎంహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | జూన్, 2017 | రాష్ట్ర ప్రభుత్వంచే భరించదగు లభ్యతను పెంచడంలో వినూత్నత |
| 13 | మారుమూల, చిట్టచివరి వరకు ప్రభుత్వ ఆరోగ్య సర్వీసులను విస్తరింప చేయడం కోసం విశిష్ట అవార్డు | మారుమూల, చిట్టచివరి వరకు ప్రభుత్వ ఆరోగ్య సర్వీసులను విస్తరింప చేయడం | ఎంహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | జూన్, 2017 | రాష్ట్రంలో మారుమూల, చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఆరోగ్య సంరక్షణ సేవలను విస్తరింపచేయడం. |
| 14 | మరింత ప్రభావవంత పిపిపి డయాగ్నస్టిక్స్ కోసం అవార్డు | డయాగ్నోస్టిక్ సర్వీసెస్ | ఎంహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | జూలై, 2017 | ఆంధ్రప్రదేశ్ జనాభాకు ఉచిత లేబొరేటరీ సర్వీసులను సమకూర్చడం |

| వరుస సంఖ్య | అవార్డు పేరు | అవార్డు ఇవ్వబడిన వ్యక్తి /సంస్థ పేరు | అవార్డు ఇచ్చిన ఏజెన్సీ | అవార్డు వచ్చిన తేదీ | ఏ విషయంలో ప్రావీణ్యత కోసం అవార్డు ఇవ్వబడింది |
|---|---|---|---|---|---|
| | ఇవ్వడమయింది. ఎక్స్ ప్రెస్ పబ్లిక్ హెల్త్ అవార్డులు | | | | |
| 15 | అవార్డ్ ఫర్ మెడర్నల్ హెల్త్ సర్వైవల్, 2వ బహుమతి, నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | మెటర్నల్ హెల్త్ | నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | జూలై, 2017 | ఆంధ్రప్రదేశ్ జనాభాకు మాతృసంబంధ ఆరోగ్య సంరక్షణ సేవలను సమకూర్చడం |
| 16 | రాష్ట్రంలో డయాగ్నొస్టిక్స్ సర్వీసుల అమలులో ఉత్తమ అవార్డు, నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | డయాగ్నొస్టిక్ సర్వీసెస్ | నేషనల్ సమ్మిట్ బెస్ట్ ప్రాక్టీస్ గుడ్ అండ్ రిపబ్లిక్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్, కేంద్ర ప్రభుత్వం | జూలై, 2017 | ఆంధ్రప్రదేశ్ జనాభాకు ఉచిత లేబొరేటరీ సర్వీసులను సమకూర్చడం |
| 17 | స్కోచ్ గోల్డ్ అవార్డ్ | చంద్రన్న సంచార చికిత్స | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | మార్చి, 2018 | గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను సమకూర్చడం |
| 18 | స్కోచ్ గోల్డ్ అవార్డ్ | ఆరోగ్య వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | స్కోచ్ స్వచ్ఛ్ భారత్ అవార్డు | మార్చి, 2018 | ఆరోగ్యంలో మొదటి అత్యుత్తమ ప్రదర్శన రాష్ట్రం |
| 19 | కాయకల్ప అవార్డులు – 2017-18 – రాష్ట్ర స్థాయి, 3 జిల్లా ఆసుపత్రులు & 4 రాష్ట్ర ఆసుపత్రులు | డిహెచ్ లు - ఏలూరు, విజయనగరం, మచిలీపట్నం, ఏహెచ్ లు – | ఎంఓహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | ఏప్రియల్, 2018 | కాయకల్ప్ ప్రొసీజరును అనుసరించేట్టి బెస్ట్ సెకండరీ హాస్పిటల్స్ |

| వరుస సంఖ్య | అవార్డు పేరు | అవార్డు ఇవ్వబడిన వ్యక్తి /సంస్థ పేరు | అవార్డు ఇచ్చిన ఏజెన్సీ | అవార్డు వచ్చిన తేదీ | ఏ విషయంలో ప్రావీణ్యత కోసం అవార్డు ఇవ్వబడింది |
|---|---|---|---|---|---|
| | | హిందూపూర్, ఆత్మకూరు, తణుకు, నూజివీడు | | | |
| 20 | 3 జిల్లా ఆసుపత్రులు & 3 ప్రాంతీయ ఆసుపత్రులుకు ఎన్.క్యు.ఏ.ఎస్ (జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు) అవార్డు | డిహెచ్ లు – మచిలీపట్నం, నంద్యాల & ఏలూరు ఏహెచ్ లు- తణుకు, కావలి, కదిరి జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాలు | ఎంఓహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | ఏప్రియల్, 2018 | జాతీయ నాణ్యతా ప్రమాణాలను పాటించేట్టి బెస్ట్ సెకండరీ హాస్పిటల్స్ |
| 21 | గ్రామీణ సర్వీసులలో ఐసిటి అత్యుత్తమ వినియోగం | చంద్రన్న సంచార చికిత్స | బిజినెస్ వరల్డ్ డిజిటల్ ఇండియా అవార్డు | జూన్, 2018 | గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య సేవలను సమకూర్చడం |
| 22 | పౌరుల సేవల కోసం అత్యుత్తమ మొబైల్ యాప్ | ఎఎన్ఎం డిగి | బిజినెస్ వరల్డ్ డిజిటల్ ఇండియా అవార్డు | జూన్, 2018 | పౌరులకు వివిధ ఆరోగ్య సేవలను సమకూర్చడానికి అత్యుత్తమ మొబైల్ అప్లికేషన్ |
| 23 | పిఎంఎస్ఎంఏ 'I ప్లెడ్జ్ ఫర్ 9 అచీవర్స్ అవార్డు | ఆరోగ్య వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | ఎంఓహెచ్ఎఫ్-డబ్ల్యు, కేంద్ర ప్రభుత్వం | జూన్, 2018 | గర్భిణీ మహిళలకు సంబంధించి నాన్-ఇఏజి రాష్ట్రాలలో పిఎంఎస్ఎంఎ క్రింద గరిష్ట దామాషాతో గల రాష్ట్రాలు |
| 24 | అమెరికన్ కాలేజ్ అఫ్ క్లినికల్ ఇంజనీరింగ్ (ఎసిసిఇ)-2018 ఇంటర్నెషనల్ అవార్డు | ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ లిమిటెడ్ | అమెరికన్ కాలేజ్ అఫ్ క్లినికల్ ఇంజనీరింగ్ (ఎసిసిఇ) | 2018, జూన్ 2 | క్లినికలు ఇంజనీరింగ్, మెడికల్ టెక్నాలజీ ప్రపంచ వ్యాప్తంగా అమెరికా, కెనడా వెలుపల గణనీయమైన మెరుగుదలలను చూపినందుకు ఏసిసిఇ-హెచ్.టి.ఎఫ్ అంతర్జాతీయ ఆర్గనైజేషన్ అవార్డును ఇవ్వడమయింది. |

## మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమం

విభజన వల్ల ఎదురైన సవాళ్లను అధిక మించడానికి మరియు విజన్ 2029 డాక్యుమెంట్లో పేర్కొన్న ఫలితాలను సాధించడానికి అనుసరించిన వ్యూహాన్ని క్రింది విధంగా వివరించడమయింది :

1. **పోషకాహార సేవలు :**

   - 3 సంవత్సరాల వయసు లోపు పిల్లల కోసం ప్రభుత్వం 'బాలామృతం' ను ప్రవేశపెట్టింది.
   - రాష్ట్ర మంతటా 153 ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుండి 257 ప్రాజెక్టులకు గర్భిణీ మరియు పాలిచ్చే మహిళల స్పాట్ ఫీడింగ్ ను పెంచడమయింది.
   - రాష్ట్రంలో శిశు మరణాల రేటు మరియు మాతృ మరణాల రేటును తగ్గించే దృష్టితో ప్రభుత్వం రాష్ట్ర పోషకాహార మిషన్ (2016-2026) ను ప్రారంభించింది.
   - పోషకాహార లోపరహిత గ్రామాల నిమిత్తం 'బహుళ-రంగ పోషకాహార కార్యచరణ ప్రణాళిక' విధానం కోసం రాష్ట్రం ఒక అంకిత భావంతో కూడిన డాక్యుమెంట్‌ను అభివృద్ధి చేసింది.
   - అదనపు పోషకాహార కార్యక్రమం క్రింద అన్ని సరుకులను ఎలక్ట్రానిక్ స్కేల్ పాయింట్ కు అనుసంధానించి, చిల్లర దొంగతనాలను నియంత్రించడానికి, గొలుసు నిర్వహణ సరఫరాను స్థిరీకరించడమయింది.

2. **కలయిక :**

   - ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ది శాఖ కలయికతో 1650 న్యూట్రీ – గార్డెన్స్ ను అభివృద్ధిచేయడమయింది.
   - గర్భిణీలు మరియు పోషకాహారంలోపం గల పిల్లలకు పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణ మద్దతు కోసం అన్ని గ్రామ పంచాయితీలకు ప్రమేయం కల్పించడమవుతున్నది.

- 'బాలసంజీవని' అనే అదనపు సప్లిమెంటేషన్ ను ప్రవేశపెట్టడమయింది. అంతేగాక రాష్ట్రంలోని షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు సాధారణ వర్గాలలోని హెచ్.బి (జిఆర్/డిల్)<11 కలిగివున్న గర్భిణీ, పాలిచ్చే మహిళలందరికి చిరుధాన్యాల ఆధారిత, ప్రొటీన్, ఎనర్జీ సప్లిమెంటేషన్ ను సమకూర్చడమవుతున్నది.
- షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల ఉప ప్రణాళిక ద్వారా మరియు సాధారణ నిధుల నుండి ఎస్.సి, ఎస్.టి మరియు సాధారణ కేటగిరీలలోని ప్రతి పోషకాహార లోపంగల పిల్లలకు ప్రతిరోజు గుడ్డు, పాలు (100 ఎంఎల్) ను సమకూర్చడమవుతున్నది.
- శిశువు, మహిళలలో పోషకాహారలోపాన్ని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలలో నిర్దష్టమైన వ్యూహాన్ని అవలంబించింది. కొండ పై భాగం మరియు దుర్భేద్యమైన ప్రాంతాలకు పోషకాహారాలను అందించడం కోసం విస్తృత కార్యకలాపాలను చేపట్టడమవుతున్నది.
- పట్టణ ప్రీ-స్కూల్స్‌ను సమీప అంగన్ వాడీ కేంద్రాలలో విలీనం చేయడంపై దృష్టి సారించడమయింది. పాఠ్యప్రణాళిక డిజైన్ మరియు తరగతి గది వ్యవహారాలను తిరిగి రూపొందించడమయింది. పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మద్దతుతో పిల్లల నమోదు మరియు అభ్యాసన పై దృష్టి పెట్టే విషయంలో గణనీయమైన మెరుగుదలను సాధించడమయింది.

**3. అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి :**

- అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద అత్యంత ప్రాధాన్యతతో చేపట్టడమయింది. ఇప్పటి వరకు రాష్ట్రం 18,301 (2014 నుండి ఇప్పటి వరకు) అంగన్‌వాడీ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేసింది.

- అంగన్‌వాడీ కేంద్రాలలో త్రాగు నీరు, విద్యుత్తు మరియు మరుగు దొడ్ల నిర్వహణ వంటి ప్రాధమిక సౌకర్యాల పై దృష్టి సారించడమయింది. అంగన్‌వాడీ కేంద్రాలలో 90 శాతం పై బడి ఇప్పుడు ఈ 3 ప్రాధమిక సౌకర్యాలను కలిగివున్నాయి.

**4. సమాచార సాంకేతిక పరిజ్ఞానం & ఐఇసి ప్రోత్సాహక చర్యలు :**

- 5 సంవత్సరాలలోపు పిల్లలలో పోషకాహార లోపం సవాళ్ళను పరిష్కరించడానికి, రాష్ట్ర ప్రభుత్వం న్యూట్రి – టిఎమ్‌సి (డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్.హెచ్‌టిఎస్.ఎపి.జిఓవి.ఇన్) ద్వారా రెగ్యులర్ ప్రాతిపదికపై బాలలందరి పోషకాహార స్థితిని గుర్తించే చైల్డ్ సెంట్రిక్ విధానాన్ని అనుసరించడమయింది.
- ముఖ్యమంత్రి ఆన్ లైన్ రియల్ టైం నిర్వహణ డాష్ బోర్డు, విశ్లేషణాత్మక ఇ-ప్రగతికి కేటాయించిన మరియు రియల్ టైం పరిపాలన వ్యవస్థ (ఆర్.టి.జిఎస్) తో అనుసంధానించిన బాలలందరు మరియు మహిళల పోషకాహార లోప ట్రాకింగ్ వ్యవస్థ (న్యూట్రి – టిఎమ్.సి) ట్రాకింగ్‌ను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది.
- 55,607 మంది అంగన్‌వాడీ వర్కర్లందరికి రియల్ టైం ప్రాతిపదిక పై డేటా అప్‌డేషన్ కోసం స్మార్ట్ ఫోన్లను సమకూర్చడమయింది, 2227 మంది సూపర్ వైజర్లకు డాష్ బోర్డు పర్యవేక్షణ మరియు పర్యవేక్షణ సమయంలో హ్యాండ్ హోల్డింగ్ కోసం స్మార్ట్ ఫోన్లను సమకూర్చడమయింది.
- అభివృద్ధి చెందిన సమాచార విద్య మరియు కమ్యునికేషన్ మెటీరియల్స్ మరియు సామాజిక వర్గాలు మరియు సర్వీస్ బట్వాడా లబ్ధిదారులలో అవగాహనను పెంపొందించడం.
- బయోమెట్రిక్ హాజరు, ఇ-ఆఫీసు, వీడియో & ఆడియో సమావేశం అమలు ద్వారా పరిపాలన వ్యవస్థను మెరుగు పరచడమయింది. సిఎఫ్ఎంఎస్ ఆర్థిక అకౌంటింగ్‌లో చట్ట చివరి స్పష్టతను తీసుకురావడమయింది.

5. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థితి :

- పోషకాహార లోప రహిత గ్రామాలను తయారుచేయడానికి ‘ఆకలి లేమి’ ; అందరు మంచి ఆరోగ్యంతో మరియు క్షేమంగా ఉండడం ; స్త్రీ, పురుష సమానత్వం ; స్వచ్ఛమైన త్రాగునీరు మరియు పారిశుధ్యం వంటి వాటిని సాధించడం పై రాష్ట్రం దృష్టి సారిస్తున్నది.
- తక్కువ బరువుతో జన్మించిన, పిల్లలలోని గిడసబారితనం మరియు తక్కువ బరువు కలిగి ఉండటం వంటి కేసులను ప్రతి సంవత్సరం 2 శాతం తగ్గించడానికి రాష్ట్రం నిర్ణయించింది.
- బాలలు మరియు మహిళలలో పోషకాహార లోపాన్ని తగ్గించడానికి ఎస్.డిజిల క్రింద ఆశించిన ఫలితాలను సాధించడానకి రాష్ట్ర, ప్రభుత్వం సమ్మిళిత విధానాన్ని అమలుచేస్తున్నది.

6. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ స్థితి :

ఎన్.టి.ఆర్ విద్యోన్నతి కార్యక్రమం క్రింద, ఉచిత ఐఎఎస్ కోచింగును ఏదేని అత్యున్నత ఐఎఎస్ సంస్థలలో అందించడమయింది. 2014-15 నుండి 2018-19 వరకు ఈ పథకాన్ని 72 మంది ప్రజలు వినియోగించుకున్నారు. మరో ముఖ్యమైన ప్రమేయ యంత్రాంగం స్కాలర్‌షిప్‌లు. 2014-15 నుండి 2018-19 వరకు గల మధ్య కాలంలో 22,234 ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ లను ఇవ్వడమయింది. అంతేగాక 5123 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ లను ఇవ్వడమయింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ ల పథకాల క్రింది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్ధులకు ప్రభుత్వం స్కాలర్ షిప్ (ఎంటిఎఫ్) రేట్లను కూడా పెంచింది. వసతి గృహాలు మరియు నైవాసిక పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు మరియు హెయిర్ కట్ చార్జి వంటి కాస్మెటిక్ చార్జీలు మరియు కుట్టుకూలి చార్జీలను కూడా గణనీయంగా పెంచడమయింది.

చంద్రన్న పెళ్లి కానుక క్రింద 5379 మంది ప్రజలకు వారి వివాహం నిమిత్తం సహాయాన్ని కూడా అందించడమయింది. దీనికి అదనంగా అనంతపురం మరియు కాకినాడలో అంధుల కోసం రెండు సదనాల ఏర్పాటు వంటి నూతన ప్రోత్సాహక చర్యను చేపట్టింది. బ్రైలీ నోటు పుస్తకాలు మరియు పాఠ్య పుస్తకాల తయారి మరియు సరఫరా చేయడానికి వీలుగా గుంటూరులో ఒక కొత్త బ్రైలీ ప్రెస్ ను ఏర్పాటు చేయడమయింది.

## క్రీడలు

రాష్ట్రంలో క్రీడల మౌలిక సదుపాయాలు మరియు సామర్ధ్యాలను మెరుగుపరిచే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ నిర్ణయాత్మకంగా పనిచేస్తున్నది. అథ్లెటిక్స్ క్రమశిక్షణ కొరకు అంతర్జాతీయ స్థాయి విదేశీ కోచ్ లను నియమించుకోవడం ద్వారా ఎంపిక చేయబడిన అథ్లెట్లు మరియు కోచ్ లకు ఉన్నత శిక్షణను కల్పించడానికి ప్రాజెక్ట్ గాండీవను ప్రారంభించడం జరిగింది. దీని క్రింద, 5 సంవత్సరాలకు రూ.100.00 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో, అథ్లెటిక్స్ లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను స్థాపించడమయింది మరియు దాని కార్యకలాపాలకు మొదటి సంవత్సరంలో అయ్యే ఖర్చు రూ.27.60 కోట్లు.

12-18 సంవత్సరాల వయస్సు గ్రూపుల మధ్య పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించేందుకు, పాంచజన్య ప్రాజెక్టు క్రింది 6 క్రీడా అకాడమీలను స్థాపించడమయింది. 19 క్రీడా విభాగాలలో ప్రస్తుతం శిక్షణ పొందిన సదరు వయస్సు గ్రూపులలో 600 మంది భావి క్రీడాకారులు ఉన్నారు. ముఖ్య చొరవతో, ఆంధ్రప్రదేశ్ పోలీసు వారి సహాయంతో రాష్ట్రంలో రోయింగ్, పడవ పందెం మరియు కయాకింగ్ వంటి క్రీడల సామర్ధ్యాలను అభివృద్ధి

చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ చొరవకు అదనంగా శాఖ యొక్క వివిధ పథకాల క్రింద క్రీడాకారులకు ఆర్థిక సహాయాన్ని కూడా కల్పించడమవుతున్నది.

రాష్ట్రంలో క్రీడా చొరవ దృష్టి, మౌలిక సదుపాయాల అభివృద్ధి మెరుగుదల కూడా ఉంది. దీనికి రూ.345.10 కోట్ల అంచనా వ్యయంతో ఆంధ్రప్రదేశ్ మంజూరు చేస్తూ 175 నియోజకవర్గాలన్నింటిలోని పిల్లలు, యువత మరియు మహిళలకు క్రీడా సౌకర్యాలను కల్పించేందుకు ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రాల (కెవికె)ను స్థాపించడం జరిగింది.

**సంస్కృతి**

**సాంస్కృతిక శాఖ చేపట్టిన కార్యక్రమాలు క్రింది విధంగా ఉన్నాయి**

| వరుస సంఖ్య | సేవ / కార్యక్రమ వివరణ | 2013-14 | 2018-19 |
|---|---|---|---|
| 1. | వృద్ధాప్య కళాకారుల పింఛను (6746) | రూ.500/- | రూ.1500. 2015, జనవరి నుండి |
| 2. | ఫెయిర్లు మరియు పండుగలు | వ్యవస్థీకరించబడలేదు | నిర్ధోషమైన తేదీలతో పండుగలు కేలండర్ ని తయారు చేయడమయింది. |
| 3. | జయంతుల వేడుక | చాలా కొద్ది జయంతులను జరుపుకోవడం జరిగింది. | 1. శ్రీ అల్లూరి సీతారామరాజు<br>2. డా. మంగళంపల్లి బాలమురళీ కృష్ణ<br>3. గిడుగు రామమూర్తి పంతులు.<br>4. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు.<br>5. శ్రీ గురజాడ అప్పారావు<br>6. శ్రీ బాపు<br>7. శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు |

| | | | |
|---|---|---|---|
| | | | 8. శ్రీ గుర్రం జుషువా |
| 4. | సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థకు ఆర్థిక సహాయం | 22 సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థలకు ఇవ్వబడతాయి | 641 సాహిత్య మరియు సాంస్కృతిక సంస్థలకు రూ.4,46,72,000 (రూపాయలు నాలుగు కోట్ల నలబై ఆరు లక్షల డెబ్బై రెండు వేలు మాత్రమే) మొత్తాన్ని ఇవ్వడమయింది. |
| 5. | సాంస్కృతిక పండుగ | ఒక ఉగాదిని మాత్రమే జరుపుకొనడమయింది | ఉగాది, సంక్రాంతి మరియు దసరా పండుగలను జరుపుకుంటారు. రాష్ట్ర రాజధానికి అదనంగా అన్ని జిల్లాల్లో ఉగాది సంక్రాంతిని జరుపుకుంటారు. ఉగాదిని జరుపుకోవడానికి ఒక్కొక్క జిల్లాకు ఇరవై ఐదు లక్షల రూపాయలను మరియు సంక్రాంతిని జరుపుకోవడానికి 1 కోటి రూపాయలను విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని శిల్పారామాలలో దసరాలను జరుపుకుంటున్నారు. |
| 6. | ప్రముఖ రచయితలకు మరియు కళాకారులకు అవార్డులు | హంస అవార్డులు మరియు ఉగాది పురస్కారాలు మాత్రమే | 1. 2018, ఉగాది పండుగ నాడు గౌరవ ముఖ్యమంత్రిగారిచే రూ.50,000 నగదు బహుమతితో కళారత్న అవార్డుతో రూ.10,000 నగదు బహుమతితో 99 ఉగాది పురస్కారాలతో 39 మంది ప్రముఖ రచయితలు గౌరవించబడ్డారు.<br>2. శ్రీ జాషువా అవార్డులను రూ.50,000లతో ప్రారంభించారు. |

| | | | |
|---|---|---|---|
| | | | 3. డా. మంగళంపల్లి జాతీయ అవార్డును రూ.10 లక్షల నగదుతో ప్రారంభించారు.<br>4. రూ.25,000 నగదుతో తెలుగు భాషా విశిష్ట పురస్కారం |
| 7. | పుస్తకాల ప్రచురణ | | శాశ్వత విలువగల 60 పుస్తకాలు. |
| 8. | పెయింటింగ్ వర్క్ షాపులు / ప్రదర్శనలు | | దాదాపు 10 వర్క్ షాపులు మరియు ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. |

**ఏపిఎస్‌సి & సిసి స్థాపన**

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో నిర్ణయాలు తీసుకొనడంలో సరళతను తీసుకొనిరావడానికి జి.ఓ.ఎంఎస్.నెం. 27లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమీషన్ ను ఏర్పాటు చేయడమయింది.

**క్రొత్త చొరవలు**

జన్మభూమి, గ్రామదర్శిని, నవ నిర్మాణ దీక్షలలో మండలాలకు శాఖ కళాజాత బృందాలను నియమిస్తుంది. ఇటీవలి గ్రామదర్శిని సచివాలయంలో శాఖ 667 మండల / గ్రామీణ బృందాలను మరియు 110 పట్టణ బృందాలను డిప్యూట్ చేసింది. కళాకారులకు పారితోషికం నిమిత్తం రూ.7,43,04,000/-ల మొత్తాన్ని మంజూరు చేసింది.

1. ఆనందలహరి : శాఖ ప్రతి ఆదివారం రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలన్నింటిలో ఆనందలహరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. దీనివలన ఆనంద సూచిక 17 శాతం నుండి 33 శాతానికి పెరిగింది.

2. యువ సంస్కృతి : ఈ కార్యక్రమం యొక్క లక్ష్య సమూహం యువతే. ఇవి మూడు బాగాలుగా ఉంటాయి.

    1. సి నుండి సి వరకు (సంస్కృతి నుండి కళాశాల వరకు)
    2. సి & సి (కళాశాల & సంస్కృతి)
    3. సి అంటే సిగా ఉంది (కళాశాల అంటే సంస్కృతి)

4. అమరావతి చంద్రుడు : ఈ కార్యక్రమాన్ని పౌర్ణమి (పూర్ణిమ) రోజున నిర్వహించడమవుతున్నది. వేలాదిమంది కళాశాల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

5. గృహిణి కల : దీనిని ఏదేని కళారూపాన్ని నేర్చుకొని, ప్రదర్శించాలనుకునే గృహిణులకు ఉద్దేశించబడింది.

6. బాల ప్రతిభ : బాల కళాకారుల కోసం ప్రతి శనివారం జివిఆర్ సంగీత కళాశాలలోని ఆడిటోరియంను కేటాయించడమవుతుంది.

7. కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల నియామకం : ఆంధ్రప్రదేశ్ జన్మస్థలం అయినందున, కూచిపూడి నృత్యం యొక్క గొప్ప శైలిని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించడానికి 181 మంది కూచిపూడి ఉపాధ్యాయులను నియమించడమయింది. ప్రతి ఉపాధ్యాయునికి నెలకు రూ.12,000/-లను చెల్లించడమవుతున్నది.

**పాఠశాల విద్యలో సాఫల్యతలు :**

1. ఎన్ఎఎస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) 2017, ర్యాంకింగులు. 10వ తరగతిలో ఆంధ్రప్రదేశ్ గణితశాస్త్రంలో మొదటి స్థానం మరియు సమగ్ర పనితీరులో 2వ స్థానంలో

ఉంది. అంతేగాక, ఎన్ఎఎస్ (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) 2014 & 2015లో 13వ, 14వ మరియు 23వ స్థానాల నుండి వరుసగా 3వ తరగతి, 5వ తరగతి మరియు 8వ తరగతిలో 1వ, 5వ మరియు 8వ ర్యాంకులను ఆంధ్రప్రదేశ్ చేరింది.

2. 2017-18 ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (యు-డిఐఎస్ఇ) డేటాపై ఏకీకృత జిల్లా సమాచారం ప్రకారం ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెంకడరీ విద్య విషయంలో స్థూల నమోదు నిష్పత్తి (జిఇఆర్) వరుసగా 85.61 శాతం, 83.96 శాతం మరియు 79.15 శాతానికి పెరిగింది.

3. ఎస్ఎస్‌సి ఉత్తీర్ణత శాతం 2014లో 91.16 శాతం నుండి 2018లో 94.48 శాతానికి పెరిగింది.

4. 2015-16లోని 6.27 శాతం, 5.47 శాతం మరియు 3.81 శాతంతో పోల్చినట్లయితే ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెకండరీ స్థాయిల్లో 2017-18లో డ్రాప్‌వుట్ రేట్లు 0 శాతం, 0.4 శాతం మరియు 3.81 శాతానికి తగ్గాయి.

5. పాఠశాల విద్యా నాణ్యతను మెరుగుపరచేందుకు, తరగతి గదులకు కంప్యూటరు మరియు హైస్పీడు కనెక్టివిటీని కల్పించడం ద్వారా పాఠశాలల్లో 3640 డిజిటల్ తరగతి గదులను నెలకొల్పడమయింది. సుదూర మరియు మారుమూల ప్రాంతాలలోని పాఠశాలల్లో నాణ్యమైన బోధనను కల్పించేందుకు రాష్ట్రంలో 1217 వర్చువల్ తరగతి గదులను ఏర్పాటు చేయడమయింది.

6. 1,78,000 టీచర్లకు వర్తించేలా 41,601 పాఠశాలల్లో టీచర్లకు ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ హాజరు.

7. విద్యా కేలండర్‌లో 2 గంటలపాటు నిర్ధిష్ట వ్యాయామ విద్య కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పాఠశాలల్లో వ్యాయామ విద్య ప్రమాణాల మెరుగుదలపై వ్యాయామ విద్య

టీచర్లకు ముమ్మర శిక్షణ మరియు ప్రతిభ క్రీడా అవార్డులు వంటి క్రీడా అవార్డులపై దృష్టి పెట్టడం.

8. బడికొస్తా కార్యక్రమం ద్వారా బాలికా విద్యను మెరుగుపరచడాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం క్రింద బాలికల హాస్టళ్లను నిర్మించడం, సైకిళ్ల పంపిణీ (3,81,142 సైకిళ్లను పంపిణీ చేయడమయింది) మరియు ఆత్మరక్షణ వంటి వివిధ చర్యలను చేపట్టడమయింది.

9. 45,228 పాఠశాలల్లోని 35,00,000 విద్యార్థులకు వర్తింపచేస్తూ ఎన్ఐసి మొబైల్ అప్లికేషన్ ద్వారా రియల్ టైమ్ మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడమే కాకుండా విద్యార్థులకు భోజనంలో ఐదు రోజులు గుడ్డు వడ్డించడాన్ని ప్రవేశపెట్టడమవుతున్నది.

10. పాఠశాల సమాచార నిర్వహణ వ్యవస్థ రూపంలో డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లు ఏర్పాటు చేయడం. ఇది, పాఠశాల విద్యా శాఖ చేపట్టిన అన్ని కార్యక్రమాలకూ మద్దతు ఇస్తూ టెక్నాలజీ బ్యాక్‌బోన్‌గా వ్యవహరిస్తున్నది.

**ఇంటర్మీడియేట్ విద్యా రంగంలో సాధించిన విజయాలు :**

1. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను 10.5 శాతం మేరకు మెరుగుపరచడమయింది.

2. 2018-19 సంవత్సరంలో, కార్పొరేట్ కళాశాలలతో సమానంగా విద్యార్థులకు ఎంసెట్ / ఐఐటి / నీట్ కోచింగ్ ఇచ్చేందుకు ప్రతి జిల్లా నుండి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను మరియు కృష్ణా, నెల్లూరులో అదనంగా 16 ప్రభుత్వ జూనియర్

కళాశాలలను 'సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' గా ఎంపిక చేయడమే కాకుండా వారికి స్టడీ మెటీరియల్ కూడా అందించడమవుతున్నది.

3. 2017-18 సంవత్సరంలో, ప్రతి కళాశాలకు 20 లక్షలను మంజూరు చేస్తూ అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కోసం నీతి ఆయోగ్ 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎంపిక చేసింది.

4. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు 01-08-2018 నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ప్రారంభించడమయింది. ఈ పథకం కోసం రూ.23 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది. 1,53,000 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. ఈ రకమైన పథకం +2 దశలో దేశంలోనే మొట్టమొదటిది.

5. మేము నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలు :

ఎ) 2017, జూన్‌లో విద్యా కార్యకలాపాలపై కొలకలూరులో ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన 'ఇన్‌స్పైర్' శిక్షణ కార్యక్రమంలో 1012 మంది జూనియర్ లెక్చరర్లకు శిక్షణ ఇవ్వడమయింది.

బి) విద్యా మరియు సంస్థాగత కార్యకలాపాలను బలోపేతం చేయడానికి విజయవాడలో 2017, ఆగస్టులో హైదరాబాదులోని లీడ్ ఇండియా పౌండేషన్ ద్వారా 364 మంది ప్రిన్సిపాళ్లకు శిక్షణ ఇవ్వడమయింది.

6. నీట్ / జెఇఇ / సిఎ పాఠ్యాంశాలతో సమానంగానూ మరియు పారిశ్రామిక, వ్యవస్థాపక అవసరాలకు అనుగుణంగా 2017-18లో సాధారణ, వృత్తి విద్యా రంగాలలోని పాఠ్య ప్రణాళికను సవరించడమయింది.

7. **2015-16 నుండి ప్రారంభిస్తూ 2017-18 వరకు రాష్ట్రంలోని శాఖీయ కార్యాలయాలతో కలుపుకొని అన్ని జూనియర్ కళాశాలల్లోనూ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.**
8. **2014-18 కాలంలో 450 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకుగాను 402 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు స్వంత భవనాలను సమకూర్చడమయింది.**
9. **2015-16 నుండి 2018-19 వరకు 185 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఇంగ్లీష్ మీడియం సెక్షన్లను సమకూర్చడమయింది.**
10. **గత 4½ సంవత్సరాలలో నూటికి నూరు శాతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఇంటర్నెట్ / వైఫై – అనుసంధానతను కల్పించడమయింది.**
11. **ప్రతిభావంతులైన విద్యార్థులకు 2016, మే నెలలో ఉచిత ఎంసెట్ కోచింగ్ తరగతులను నిర్వహించడమయింది.**
12. **అన్ని జూనియర్ కళాశాలల్లోనూ 2015-16 విద్యా సంవత్సరం నుండి వారానికి ఒకసారి యోగా, మెడిటేషన్ తరగతులను నిర్వహించడమయింది.**

**ఉన్నత విద్యా రంగంలో సాధించిన విజయాలు :**

1. **2912 ఎకరాల విలువైన భూమిని సమకూర్చడమే కాకుండా భూ సేకరణ మరియు ప్రహరీ గోడల నిర్మాణం కోసం రూ.131.33 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం ద్వారా రాష్ట్రంలో ఐఐటి, నీట్, ఎఐఐఎంఎస్, ఐఐఎస్ఇఆర్ వంటి 11 ప్రముఖ జాతీయ సంస్థలను ఏర్పాటు చేయడమయింది.**
2. **రాష్ట్రంలో విట్, ఎస్ఆర్ఎం, కెఆర్ఇఎ మొదలైనటువంటి ప్రముఖ గ్రీన్ ఫీల్డ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయడం కోసం 11 సంకల్ప లేఖలను (ఆసక్తి వ్యక్తీకరణ) జారీ చేయడమయింది. ఈ చర్య వల్ల 10 సంవత్సరాల్లో 1,72,982**

మందికి పైగా విద్యార్థులతో రూ.11,360 కోట్ల విలువైన పెట్టుబడులను తీసుకురావాలని ఆశించడమయింది.

3. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎంహెచ్ఆర్డి 6 సుప్రసిద్ధ సంస్థలను (ఐఓఐ) ఎంపిక చేసింది. అవి త్వరలోనే ప్రపంచ ప్రఖ్యాత సంస్థలుగా రూపొందడానికి వాటికి అవసరమైన స్వయం ప్రతిపత్తిని మరియు మద్ధతును అందించడమవుతుంది.

4. 2017-18 సంవత్సరానికి సంబంధించిన తాజా 'ఎఐఎస్హెచ్ఇ' (ఉన్నత విద్యపై అఖిల భారత సర్వే) నివేదిక ప్రకారం, ఆంధ్రప్రదేశ్ స్థూల నమోదు నిష్పత్తి 30.9. ఇది జాతీయ సగటు 25.2 కంటే ఎక్కువ మరియు 2010-11లో ఉన్న 28.4 కంటే మెరుగయింది.

5. 2017-18 నాటికి, 2015 సంవత్సరం వరకు ర్యాంకింగుల్లో పాల్గొంటున్న 0 విశ్వవిద్యాలయాలతో పోల్చినప్పుడు 'ఎన్ఐఆర్ఎఫ్' జాతీయ ర్యాంకింగ్స్‌లో 6 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అత్యున్నతమైన 100 స్థానాలలోపు నిలిచాయి. అంతేకాక, ఆంధ్రా విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం 'ఎన్ఐఆర్ఎఫ్' జాతీయ ర్యాంకింగ్స్‌లో అత్యున్నత 50వ స్థానానికి చేరాయి.

6. నాలుగు (4) విశ్వవిద్యాలయాలు ఎ+ మరియు ఎ గ్రేడులను సాధించడంతోపాటు 16 రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 10 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఎన్ఎఎసి (న్యాక్) గుర్తింపును పొందాయి.

7. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు మరియు హైస్పీడ్ ఇంటర్నెట్ అనుసంధానాలకు వీలుకల్పించడం ద్వారా 46 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మరియు 84 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లకు (నూటికి నూరు శాతం) డిజిటల్ తరగతి గదులను సమకూర్చడమయింది.

8. సుదూర లేదా చేరుకోవడానికి సాధ్యంకాని భౌగోళిక ప్రాంతాలలో ఉన్న పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు క్రియాత్మకంగా బోధించదగు సుదూరంలో ఉన్న

ఉపాధ్యాయుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో (నూటికి నూరు శాతం) మరియు 62 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రభుత్వం 191 వర్చువల్ తరగతి గదులను నిర్మించింది.

9. ఇప్పటివరకు 1,78,649 మంది విద్యార్థులకు ఉపాధి కల్పిస్తూ రాష్ట్రంలోని 8 లక్షలకు పైగా లబ్ధిదారులకు పారిశ్రామిక సంబంధిత కోర్సులు, శిక్షణ ద్వారా నైపుణ్యాభివృద్ధి. టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలలో శిక్షణ ఇప్పించడానికి సిమెన్స్, డస్సాల్ట్ సిస్టమ్స్, సిస్కో, బ్రిటీష్ కౌన్సిల్ మొదలైనటువంటి ప్రముఖ నాలెడ్జ్ పార్టనర్లతో పారిశ్రామిక ఒప్పందాలను కుదుర్చుకోవడం.

10. టీచర్లు, ప్రిన్సిపాల్స్ కోసం వివిధ సామర్థ్య రూపకల్పన కార్యక్రమాల ద్వారా టిస్, బిసి-ఇఎల్ఎఫ్, ఐఎస్‌బి, ఎఎస్‌సిఐ, సిఐపిఎస్, ఎన్‌యుఇపిఎ, ఏపిహెచ్‌ఆర్‌డిఐ మరియు నిట్ వరంగల్ వంటి సంస్థల సమన్వయంతో శిక్షణ ప్రారంభించడమయింది. దీని క్రింద 1860 మంది 2014 తరువాత నుండి శిక్షణ పొందారు.

11. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు 75 శాతం ఫీజు తగ్గింపును కల్పించేందుకు యు.ఎస్.ఏ., ఓహియోలోని రైట్ స్టేట్ యూనివర్శిటీతో విదేశీ సహకారాలు. రాష్ట్రంలో విదేశీ విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు యూనివర్శిటీ ఆఫ్ కాలిఫోర్నియా బెర్కిలీ మరియు కర్టిన్ యూనివర్శిటీతో భాగస్వామ్యం.

**ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ రంగంలో సాధించిన విజయాలు :**

1. ఎంఎంఆర్‌లో 83 (2014-15) నుండి 65.81 (2018-19) కి తగ్గుదల.
2. ఐఎంఆర్‌లో 37 (2014) నుండి 10.51 (2018-19) కు తగ్గుదల.
3. 279 వాహనాలతో తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ అనే నూతన ప్రోత్సాహక చర్య ద్వారా 719,512 మంది ప్రసవానంతర మహిళలను ఇంటి వద్దకు చేర్చడమయింది.

4. ఉచిత డయాలసిస్ కేంద్రాలను 14 నుండి 48కి పెంచడమయింది. ఇవి, 5946 మంది వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నాయి.

5. నాణ్యమైన కంటి-సంరక్షణ కోసం 115 కేంద్రాలలో 6,67,796 మంది లబ్ధిదారులకు వర్తింపు చేస్తూ ముఖ్యమంత్రి ఇ-ఐ కేంద్రాలను ఏర్పాటు చేయడమయింది.

6. బోధనాసుపత్రులంటిలో మరియు 4 ఏపివివిపి ఆసుపత్రులలో మొదటిసారి లినెన్ మరియు లాండ్రి సర్వీసులను ప్రవేశపెట్టడమయింది.

7. గర్భిణీలకు నాలుగు ప్రసవ పూర్వ చెక్-అప్‌లలో 74 శాతం (2014-15) నుండి 80 శాతానికి (2017-18) పెరుగుదల.

8. ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే శస్త్ర చికిత్సల సంఖ్య 2014-15 తో (4.39 లక్షలు) పోల్చినపుడు 2017-18 (11.99 లక్షలు) లో 173 శాతం మేర పెరిగాయి.

9. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో చేసే ల్యాబ్ డయాగ్నస్టిక్ టెస్ట్‌లు 2014-15తో (1.48 లక్షలు) పోల్చినపుడు 2017-18లో (3.25 లక్షలు) 120 శాతం మేర పెరిగాయి.

10. ఆసుపత్రులలో ప్రసవాల శాతం 97 శాతం (2014-15) నుండి 99.2 శాతానికి (2018-19) పెరిగింది.

11. పూర్తి ఇమ్యునైజేషన్ (1-5 సంవత్సరాలు) 79.78 శాతం (2014-15) నుండి 112.95 శాతానికి (2018-19) పెరిగింది.

12. పూర్తి ఇమ్యునైజేషన్ (0-1 సంవత్సరాలు) 95.07 శాతం (2014-15) నుండి 101.22 శాతానికి (2018-19) పెరిగింది.

13. 2014-15 (43,611,539) తో పోల్చినప్పుడు 2018-19 (6587575) లో ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ల శాతం 55.05 శాతం పెరుగుదల.

14. 2014-15 (2526211) తో పోల్చినప్పుడు 2018-19 (3452592) లో ప్రభుత్వ ఆసుపత్రులలో ఇన్ పేషెంట్ల శాతంలో 36.67 శాతం పెరుగుదల.

15. 2014-15 (21077 కేసులు) తో పోల్చినప్పుడు 2018-19 (5638 కేసులు) లో 73.25 శాతానికి మలేరియా కేసుల తగ్గుదల.

16. ఎన్ఎక్యుఎస్ ధృవీకరణ విషయంలో 0-25 ఆసుపత్రులకు (జిల్లా ఆసుపత్రులు మరియు ప్రాంతీయ ఆసుపత్రులు) పెరిగాయి మరియు 8 బోధనా ఆసుపత్రులకు సంబంధించి ఎన్ఏబిహెచ్ గుర్తింపు విషయంలో పూర్వ మదింపు పూర్తయింది.

17. ఆరోగ్య సంరక్షణపై జేబు ఖర్చు నుండి తలసరి ఖర్చు 2015లో ఉన్న రూ.5770 నుండి 2018లో రూ.587కు అంటే; 90 శాతం తగ్గింది.

18. మహాప్రస్థానం – 53 వాహనాల శ్రేణితో ప్రభుత్వ ఆసుపత్రుల నుండి 30671 మంది మృతుల గౌరవప్రద తరలింపు.

19. 45 ప్రభుత్వ ఆసుపత్రులలో సోలార్ రూఫ్ టాప్.

20. గిరిజన ప్రాంతాలలోని 153 'పిహెచ్సి'లన్నింటినీ 24x7 పిహెచ్సిలుగా మార్చడమయింది.

21. మారుమూల, చేరుకోలేని ఐటిడిఏ ప్రాంతాలలో 122 ఫీడర్ అంబులెన్సుల సర్వీసులను ప్రవేశపెట్టడమయింది.

22. ఆరోగ్య విద్యపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రతీ నెలా 7వ తేదీన రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి ఆరోగ్య బులిటెన్లు విడుదల.

23. వైద్య పరికరాల తయారీ సంస్థకు అంకితం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిధిలో దేశంలోనే మొట్టమొదటిదైన ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్ లిమిటెడ్ (ఎఎంటిజెడ్) ను ఏర్పాటు చేయడమయింది.

**మహిళా, శిశు సంక్షేమ రంగంలో సాధించిన విజయాలు :**

1. ఐసిడిఎస్ పరిధిలో సప్లై చైన్ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపరచడం.
2. 90 శాతానికి పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు 3 మౌలిక సదుపాయాలు ఉన్నాయి. (54,906 ఎడబ్ల్యుసిలకు త్రాగునీటి సదుపాయం ఉంది. 54,697 ఎడబ్ల్యుసిలకు విద్యుత్ సదుపాయం ఉంది. 54,906 ఎడబ్ల్యుసిలకు మరుగుదొడ్ల సదుపాయం ఉంది.)
3. స్వంత భవనాలను కలిగివున్న అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య పెరిగింది.
4. సిడిపిఓ కార్యాలయాల కోసం భవనాల నిర్మాణం
5. పంచాయితీలలో 1500 పోషక – ఉద్యానవనాలను అభివృద్ధి చేయడమయింది.
6. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, పౌష్టికాహార లోపం గల పిల్లల కోసం ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమం
7. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా లబ్ధిదారుల నుండి ఆన్‌గోయింగ్ ఫీడ్ బ్యాక్‌తో అనుబంధ పౌష్టికాహారం క్రింద పాఠశాలల పూర్వ లబ్ధిదారుల కవరేజి.
8. ఎస్ఇఆర్‌పి, ఎంఇపిఎంఎ, మునిసిపలు పరిపాలన, గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం, ఆరోగ్య పాఠశాల, విద్యా శాఖలతో మెరుగుపరచిన సమ్మేళనం.
9. ఆర్‌టిజిఎస్ ద్వారా ప్రభుత్వం చేపట్టిన సర్వేలో సేవల అందుబాటు విషయంలో పౌరుల సంతృప్తి స్థాయిలో శాఖ 2వ స్థానం సాధించింది.

**పాఠశాల విద్య ఉన్నత, విద్య కోసం అవార్డులు, గుర్తింపులు :**

1. **7 సార్క్ దేశాల నుండి 9 కేటగిరీలలో 296 ఎంట్రీలలో 2016, ఇ-గవర్నెన్స్ కోసం దక్షిణ ఆసియా మాంథన్ అవార్డు.**
2. **2017 లో 2 స్కోచ్ స్మార్ట్ ఇ-గవర్నెన్స్ అవార్డులు.**
3. **2018 ఇ-గవర్నెన్స్ యొక్క సమర్ధ అమలు కోసం కంప్యూటర్ సోసైటీ ఆఫ్ ఇండియా-నిహిలెంట్ అవార్డు.**
4. **సిఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య), వీబాక్స్, పీపుల్ స్ట్రాంగ్ సంయుక్త కార్యక్రమం అయిన 2019 భారత నైపుణ్యాల నివేదికలో, ఉపాధి సామర్ధ్యత అంశంలో దేశంలోనే నెం.1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల ఉపాధి సామర్ధ్యత 2017లో 42.08 శాతం నుండి 2018లో 63.11 శాతానికి పెరిగింది.**
5. **రాష్ట్రంలో డిగ్రీ కళాశాలలు యుజిసి ద్వారా ఉన్నత్ భారత్ అభయాన్ అవార్డును పొందాయి. 5 డిగ్రీ కళాశాలలు స్వచ్ఛభారత్ అవార్డులను అందుకున్నాయి.**
6. **స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం అందించే యూనివర్శిటి ఇన్నోవేషన్ ఫెల్లో ప్రొగ్రామ్స్ క్రింద ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాల నుండి 679 మంది పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి 258 మంది విద్యార్ధులు ఎంపికయ్యారు.**
7. **యుఎస్ఎ బోస్టన్ నార్త్ఈస్ట్రాన్ విశ్వవిద్యాలయం అందించే ఎంట్రిప్రెన్యూర్ షిప్ అండ్ వెంచర్ డెవలప్ మెంట్ ప్రొగ్రామ్ లో 25,000 మంది విద్యార్ధులను వర్తింపు చేయడమయింది. 32 ఆలోచనలను స్టార్ట్-అప్ కంపెనీలుగా మార్చడం జరిగింది.**
8. **ఫిన్ ల్యాండ్, కజానీ విశ్వవిద్యాలయం అందించే గేమింగ్ & యానిమేషన్ కోర్సులో 500 మంది విద్యార్ధులు శిక్షణ పొందారు. వారు రూపొందించిన 13 గేమ్స్ ను గూగుల్ ప్లే స్టోర్ లో చేర్చడమయింది.**

**మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం అవార్డులు, గుర్తింపులు :**

1. ప్రపంచ బ్యాంక్ సహకరించే పౌష్టికాహార మిషన్ క్రింద మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ లక్ష్యాలను సాధించి, బట్వాడా ఆధారిత సూచికల క్రింద 3 సార్లు నిధులను పొందడం జరిగింది.
2. కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నుండి పోషన్ అభియాన్ క్రింద శాఖ ఉత్తమ నిర్వహణ రాష్ట్రం అవార్డును పొందింది.
3. అందించిన సేవలకు ప్రజల సంతృప్తి క్రింద శాఖ రెండవ ఉత్తమ స్థాయిని సాధించింది, జన్మ భూమి మా వూరు కార్య క్రమం సమయంలో గౌరవ ముఖ్య మంత్రి గారి నుండి గుర్తింపు పొందడం జరిగింది.

**ముగింపు & ముందున్న మార్గం**

ఆరోగ్యకరమైన మరియు ఆనందదాయకమైన సమాజాన్ని ఏర్పాటు చేయడానికి గాను, స్థిరమైన మరియు సంపూర్ణమైన వృద్ధిని ప్రోత్సహించడానికి స్థూల దృష్టితో మానవ మరియు సాంఘిక అభివృద్ధిలో ప్రస్తుత ప్రభుత్వం చేసిన శ్రద్ధా పూర్వకమైన పనిని ప్రధానంగా తెలియచేయడానికి శ్వేత పత్రం ప్రయత్నిస్తున్నది.

పాఠశాల విద్యా శాఖ విద్యార్థుల అభ్యాసన ఫలితాలను మెరుగుపర్చడానికి మరియు గణనీయంగా పాఠశాల విద్యను మెరుగుపరచడానికి ఇంటర్ వెన్షన్ల కోసం ఈ క్రింది కీలక అంశాలను గుర్తించింది.

- ప్రీ-స్కూలు పాఠ్య ప్రణాళిక మరియు టీచరు ట్రైనింగ్ ప్రోగ్రాం రూపకల్పన, అమలు.

- అన్ని గ్రేడులలో సంతోష పాఠ్య ప్రణాళిక, ఐసిటి విధానాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ అప్లికేషను, 21వ శతాబ్దపు నైపుణ్యాలు (కమ్యూనికేషను, క్రిటికల్ థింకింగ్, సమాచారం మొదలగునవి) జెండర్ సెన్సిటివిటి, వ్యాయామ విద్య, విపత్తు నిర్వహణ, పాఠశాల బాలల రక్షణ భద్రత మొదలగు వాటిని ఏకీకృతం చేస్తూ పాఠ్య ప్రణాళికల సవరణను చేపట్టడం.

- అత్యంత నాణ్యతా మదింపులను నిర్వహించడం, వివిధ మదింపులలో విద్యార్ధి పనితీరును అంచలంచెలుగా విశ్లేషణ ఉండేలా చూడడం, విషయాంశం వారీగా, పాఠశాల వారీగా, మండలం, జిల్లా వారీగా విద్యార్థి పనితీరు సూచికలను వ్యాప్తి చేయడం, భాగస్వాములందరూ వినియోగించుకోవడం.

- ఇతర జిల్లాలకు ప్రత్యేక ప్రాజెక్టులను విస్తరింప చేయడం, పేలవమయిన ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్ధుల కోసం క్రమానుగత ప్రత్యోపాయ కార్యక్రమాన్ని అమలుపరచడం.

- టీచరు విద్య నాణ్యతను పెంచడం, అత్యంత నాణ్యతగల టీచింగు వనరులను సమకూర్చడం, విద్యకు సంబంధించి కీలక అంతరాల విషయాలలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణలపై దృష్టిపెట్టడం.

- డిజిటల్ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ ను స్థాపించడం, డిజిటల్ క్లాస్ రూంలు (డిసిఆర్), వర్చువల్ క్లాస్ రూంలు (విసిఆర్) లను విస్తరించడం ద్వారా తరగతి గది బోధన, అభ్యాసనల సాంకేతికత ఏకీకరణను బలోపేతం చేయడం. పర్సనలైజ్డ్ అడప్టివ్ లెర్నింగ్ (పిఎఎల్) మోడల్స్ ను భారీ స్థాయిలో అమలుపర్చడం, అన్ని గ్రేడుల కోసం, పాఠ్య పుస్తకాలలో క్యూ ఆర్ కోడ్ లను ఇవ్వడం, డిజిటల్ కంటెంట్ మరియు విషయాంశంలో టీచర్ల కోసం ఏపిఇ నాలెడ్జి ఎక్ఛేంజ్ పోర్టల్ ద్వారా మెరుగైన సేవలను విస్తరింప చేయడం మొదలగునవి.

భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే విద్యార్థులు ఆనందదాయకంగా సంతృప్తికరంగా సామర్ధవంతంగా మరియు బాధ్యతాయుతంగా ఉండేట్టలు చూడటానికి ఉందరికీ వీలు కల్పించే ఒక ఎకా సిస్టంను ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో 'ఛైల్డ్-సెంట్రిక్' పాఠశాల విద్య వైపుగా బడి పరివర్తన విజన్ వెళ్ళవలసి ఉంటుంది.

**బడి పరివర్తన ప్రధాన విశిష్టతలు క్రింది విధంగా ఉన్నాయి :**

- వ్యవస్థ ప్రాధాన్యత నుండి 'ఛైల్డ్-సెంట్రిక్' విధానానికి ప్రధానంగా మారడం, ఇక్కడ బాలుర అభివృద్ధి పరిరక్షణ సమాజంలో భాగస్వామ్యం వంటివి అన్ని పనులలో ప్రధానంగా ఉంటాయి.
- చేపట్టిన కార్యకలాపాలు ఫలితాల ప్రాధాన్యతగా ఉంటాయి.
- మధ్యలో ప్రమేయాలు, ప్జెక్టు పునరభ్యాసన అంటే ఒక జీవిత చక్ర విధానాన్ని అనుసరిస్తాయి.

సగటున 1 శాతం పాయింట్ విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి (17 నుండి 19), విశ్వవిద్యాలయాల సంఖ్య (28 నుండి 34) మరియు జిఇఆర్ (ఎస్.సిలు & ఎస్.టి.లు) మెరుగుదల వంటి సూచికలు నిరంతర అభివృద్ధిని చూపించేటటువంటి ఏఐఎస్‌హెచ్ఇ (ఉన్నత విద్యపై అఖిల భారత సర్వే) వార్షిక నివేదికలో ప్రత్యక్షంగా గడిచిన 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లోని ఉన్నత విద్యా శాఖ గణనీయమైన మెరుగుదలను చూసింది.

రాబోయే 5 సంవత్సరాలలో రాష్ట్ర సంస్థలను బలోపేతం చేయడం, ప్రైవేటుపరమైన వాటిని బలపరచడం, స్థూల నియామక నిష్పత్తిని మెరుగుపరచడం మరియు ఉన్నత విద్యలో లింగ అసమానతను తగ్గించడం ద్వారా రాష్ట్రంలోని ఉన్నత విద్యా నాణ్యతను నిరంతరంగా అభివృద్ధిపరచడానికి ప్రస్తుత ప్రభుత్వం యోచిస్తున్నది. పరిశ్రమ ఆధారిత పాఠ్యప్రణాళికలు, తప్పనిసరి ఇంటర్న్ షిప్ లు మరియు ఆవిష్కరణల ద్వారా మెరుగైన బోధన ద్వారా విద్యార్థుల ఉపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ 1400 ప్రభుత్వ ఆరోగ్య సదుపాయాలు, 7500 ఉప-కేంద్రాలు, 22 నూతన చొరవలలో పౌరులకు నాణ్యమైన, భరించదగు ఆరోగ్య సంరక్షణను సమకూర్చడానికి మరియు "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ – ఆనంద ఆంధ్రప్రదేశ్ "గా తీర్చిదిద్దడానికి నిరంతరాయంగా కృషిచేస్తున్నది.

సంస్కృతిపంరగా మరింత పురోగతిని సాధించడానికి సాంస్కృతిక మరిన్ని చొరవలను చేపట్టింది. ఈ విషయంలో కూచిపూడి నాట్యారామం కోసం రూ.23.00 కోట్ల అంచనా వ్యయంతో 43.91 ఎకరాల భూమిని సేకరిస్తుంది. 7 అకాడమీలను నెలకొల్పడానికి జిఓలను జారీ చేయడమయింది. అవేవంటే,

1. సాహిత్య అకాడమీ
2. సంగీత నృత్య అకాడమీ
3. నాటక అకాడమీ
4. ఫోల్క్ అండ్ క్రియేటివిటీ అకాడమీ
5. దృశ్య కళల అకాడమీ
6. హిస్టరీ అకాడమీ
7. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ

ఇందులో నాటక అకాడమీని ఏర్పాటు చేయడమయింది. పనిచేయడం ప్రారంభించింది. మిగిలిన ఆరింటిని త్వరలోనే ఏర్పాటు చేయడమవుతుంది. తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ (టిఎల్‌డిఎ) ప్రాధికార సంస్థలో సరిఅయిన వ్యక్తులను నియమించడానికి పేర్లను సూచించేందుకు ఒక శోధన కమిటీని నియమించడమయింది. ప్రాధికార సంస్థ త్వరలోనే ఉనికిలోకి వస్తుంది.

ప్రస్తుత ప్రభుత్వం యుఎన్ చే స్వీకరించినట్టి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజిలు) నుండి ఆధారాలను తీసుకుంటూ సాంఘిక అవసరాల పరిష్కారానికి అభివృద్ధి చేసినట్టి వ్యూహాలతో చేతులో చేసివేసి వెళ్లడానికి ఆర్థిక వృద్ధిని నిర్మూలించడానికి వ్యూహాలను నిర్ధారిస్తుంది. అవి ఏవిటంటే,

**సార్వత్రిక ప్రాథమిక విద్య**

- విద్యార్థుల నమోదు మరియు మెరుగుపరిచేందుకు రాష్ట్రంలో మనఊరు, మనబడి, బడిపిలుస్తోంది వంటి నమోదు కార్యక్రమాలను ప్రారంబించడం జరిగింది. ఫలితంగా,

2017-18 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (యు-డిఐఎస్ఇ) డాటాపై ఏకీకృత జిల్లా సమాచారం ప్రకారం వరుసగా ప్రాథమిక ప్రాథిమికోన్నత మరియు సెకండరీలకు స్థూల నమోదు నిష్పత్తి 85.61%, 83.96% మరియు 79.15% (3-4% సగటు పెరుగుదల) నకి పెరిగింది. రాబోవు సంవత్సరాలలో 100% నమోదును అందుకోవడానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

- హెచ్ఐవి, మలేరియా మొదలగున్న ప్రసూతి ఆరోగ్య సంరక్షణ మరియు పోరాడుతున్న వ్యాధులలో పిల్లల నైతికత, మెరుగుదలలో తగ్గుదల.
- ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమర్ధవంతమైన పథకాలు మరియు విధానాలతో ఎంఎంఆర్ మరియు ఐఎంఆర్ 83 (2014-15) నుండి 65.81 (2018-19) మరియు 37 (2014-15) నుండి 10.51 (2018-19) కి తగ్గింది. అంతేగాక, ఆరోగ్య అంధ్రప్రదేశ్ గా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలనే దృష్టితో నాణ్యమైన మరియు సరైన ఆరోగ్య రక్షణను కల్పించేందుకు 1400 ప్రజా-ఆరోగ్య సౌకర్యాలు 7500 ఉప కేంద్రాలు మరియు 22 కొత్త కార్యక్రమాలను సరైన ఆరోగ్య మౌలిక సదుపాయలను కల్పించింది.

- **పౌరుల శారీరక శ్రేయస్సు**

2017-22 క్రీడల పాలసీ ప్రకారం, క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రపంచ శ్రేణి శిక్షకులు మరియు కేంద్రాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టనుంది. శారీరక శిక్షణ మరియు క్రీడలలో 60 % జనాభా పాల్గొనడాన్ని కలిగి ఉండాలని రాష్ట్రం ఉద్దేశిస్తున్నది. “స్వర్ణాంధ్ర విజన్ 2029” లో అందరూ పాల్గొంటూ, ఆధునిక క్రీడలతో మానవ వనరుల అభివృద్ధి క్రీడా విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేస్తూ అత్యుత్తమ ప్రదర్శన

కేంద్రాల ఏర్పాటును అందించడానికి రాష్ట్రం ప్రయత్నం చేస్తున్నది. భౌతిక మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు క్రీడా సామాగ్రి ఏర్పాటుకు పెట్టుబడులు పెడుతుంది.

- విద్యార్థులకు శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు : సిమెన్స్, డస్సాల్ట్ సిస్టమ్స్ వంటి ప్రఖ్యాతి సంస్థల సహకారంతో విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను కల్పించడానికి వివిధ వృత్తిశిక్షణ, శిక్షణ మరియు నియామకాలను చేపట్టడమయింది. ఇటీవలే 2019 భారతీయ నైపుణ్యాల నివేదికలో విద్యార్థుల ఉపాధికల్పనలో రాష్ట్రం మొదటి స్థానాన్ని సాధించింది. 2017లో 42.08 శాతం నుండి 2018 లో 63.11 శాతానికి విద్యార్థుల ఉపాధికల్పన స్థాయిలు గణనీయంగా పెరిగినపుడు, ప్రతి విద్యార్థి మరియు యువతకు ఇంటర్న్ షిప్ లు, ఉద్యోగాలు మరియు ఇతర ఉపాధిని కల్పించేందుకు ప్రస్తుత ప్రభుత్వం 100 శాతానికి ఉపాధికల్పన స్థాయిలను మెరుగుపరచేందుకు యోచిస్తుంది.

గత 5 సంవత్సరాలుగా మానవ మరియు సామాజిక అభివృద్ధిలో స్థిరమైన పెరుగుదల ఉన్నందున, స్థిరమైన ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిని సాధించడానికి మానవ వనరుల అభివృద్ధి (హెచ్ ఆర్ డి) ఎదుర్కొంటున్న సవాళ్లు అపారమైనవి. తరువాతి దశాబ్దంలో కూడా ఇది కొనసాగుతుంది. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో మానవీయ మూలధనం యొక్క పూర్తి సామర్థ్యాన్ని గుర్తించి మరియు ఆంధ్రప్రదేశ్ ను ఒక సామాజిక, విజ్ఞాన రాజధానిగా చేయాలనే లక్ష్యంతో భారీ ప్రగతిని సాధించి దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా తయారు చేయడానికి కట్టుబడి ఉంది.